# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — CELEBRATING 11TH YEAR ANNIVERSARY — ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

సంపుటి : 1 సంచిక : 49 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : నరసరావుపేట ఆదివారం 26 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 49 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NARASARAO PETA SUN 26 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ‘మొంథా’ తుపాను వస్తోంది...
# అప్రమత్తంగా ఉండండి
## సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

- ‘మొంథా’ తుపాను ముప్పుతో ఏపీకి రెడ్ అలెర్ట్ జారీ
- అధికారులతో సీఎం చంద్రబాబు అత్యవసర టెలీకాన్ఫరెన్స్
- ఈ నెల 28న కాకినాడ వద్ద తీరం దాటనున్న తుపాను
- గంటకు 110 కి.మీ వేగంతో పెనుగాలులు వీచే అవకాశం
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం
- తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై ‘మొంథా’ తుపాను విరుచుకుపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. యూఏఈ పర్యటన నుంచి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, తుపాను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేశారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలెర్ట్‌ను ప్రస్తావిస్తూ, ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో తుపాను ప్రభావం రాష్ట్రంపై తీవ్రంగా ఉంటుందని సీఎం తెలిపారు. ముఖ్యంగా ఈ నెల 28వ తేదీ సాయంత్రం కాకినాడ సమీపంలో ‘మొంథా’ తీవ్ర తుపానుగా తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని అంచనా వేస్తున్నట్లు వివరించారు. దీని ప్రభావం శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకు ఉంటుందని, 80 నుంచి 100 మిల్లీమీటర్ల మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఇప్పటి నుంచే సమగ్ర సన్నాహక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. “ఈ విపత్తు సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటం కంటే ముఖ్యమైనది ఏదీ లేదు. ప్రతి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి. తక్షణమే సహాయక చర్యలు చేపట్టేందుకు అవసరమైన వనరులను సమకూర్చుకోవాలి” అని చంద్రబాబు నిర్దేశించారు. తీరప్రాంత ప్రజలకు తుఫాన్ తీవ్రతపై అవగాహన కల్పించి, వారిని సురక్షిత ప్రాంతాలకు,

వివరాలు 2లో..



# పూర్తి విశ్వాసంతో తిరిగి వస్తున్నా

- మంత్రి నారా లోకేశ్ ఏడు రోజుల ఆస్ట్రేలియా పర్యటన ముగింపు
- నాలుగు నగరాల్లో విశ్వవిద్యాలయాలు, పరిశ్రమల ప్రతినిధులతో భేటీ
- 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యమని స్పష్టీకరణ
- క్రీడలను కూడా ఆర్థిక వనరుగా మార్చే అవకాశం ఉందన్న లోకేశ్
- ఏపీకి ప్రయోజనకరమైన భాగస్వామ్యాలు వస్తాయని ధీమా వ్యక్తం
- నైపుణ్యాభివృద్ధి, ఆర్ అండ్ డీ రంగాలపై ప్రత్యేక దృష్టి

పెన్ పవర్ డెస్క్:ఏపీ ఐటీ, మానవ వనరులు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తన ఏడు రోజుల ఆస్ట్రేలియా పర్యటనను విజయవంతంగా ముగించారు. నాలుగు నగరాల్లో సాగిన ఈ పర్యటన రాష్ట్రానికి ఎంతో ఫలవంతంగా సాగిందని, త్వరలోనే కీలక భాగస్వామ్యాలు కుదరనున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ పర్యటన ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకున్నానని,

వివరాలు 2లో..

## కరూర్ బాధితులను కలవనున్న విజయ్..
### రిసార్ట్‌లో 50 గదులు బుక్



టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో విజయ్ బాధిత కుటుంబాలను

వివరాలు 2లో..

## వైకాపా అక్రమాలన్నింటినీ బయటకు తీస్తాం



విజయవాడ: వైకాపా అక్రమాలన్నింటినీ బయటకు తీస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి డేటా సెంటర్ అంటే ఏంటో కూడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం

వివరాలు 2లో..

## కర్నూలు బస్సు ప్రమాదంలో
# వీడిన మిస్టరీ

- బైక్ వెనుక కూర్చున్న ఎర్రిస్వామి అనే యువకుడ్ని ప్రశ్నించిన పోలీసులు
- బైక్‌ను బస్సు ఢీకొట్టలేదని తేలిన వైనం
- ముందుగా బైక్ స్కిడ్ అయి డివైడర్‌ను ఢీకొట్టిందని నిర్ధారణ
- కిందపడిన బైక్‌ను బస్సు ఈడ్చుకెళ్లడంతో మంటలు చెలరేగాయి
- ప్రమాదంలో 19 మంది మృతి చెందినట్లు హోంమంత్రి ప్రకటన




కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం వెనుక ఉన్న మిస్టరీ వీడింది. తొలుత ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, బైక్‌ను నేరుగా ఢీకొట్టడం వల్లే మంటలు చెలరేగాయని భావించగా, పోలీసుల దర్యాప్తులో అది తప్పని తేలింది. బైక్‌పై వెనుక కూర్చుని ప్రయాణిస్తూ స్వల్ప గాయాలతో బయటపడిన ఎర్రిస్వామిని పోలీసులు ప్రశ్నించడంతో అసలు వాస్తవాలు

వివరాలు 2లో..

## ఒక్క జిల్లాలోనే 222 టన్నుల బంగారం..
## రాజస్థాన్‌లో బయటపడ్డ కొత్త గనులు!

- రాజస్థాన్‌లో వెలుగుచూసిన భారీ బంగారు నిల్వలు
- బన్స్‌వారా జిల్లాలో మూడో బంగారు గని గుర్తింపు
- సుమారు 222 టన్నుల స్వచ్ఛమైన బంగారం లభించే అవకాశం
- దేశ డిమాండ్‌లో 25 శాతం తీర్చగలదని అంచనా
- బంగారంతో పాటు ఇతర ఖనిజాలు కూడా లభించే ఛాన్స్



దేశంలో అత్యధిక ఖనిజ సంపద కలిగిన రాష్ట్రాల్లో ఒకటైన రాజస్థాన్, ఇప్పుడు బంగారు నిల్వల విషయంలో మరోసారి వార్తల్లో నిలిచింది. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతమైన బన్స్‌వారా జిల్లాలో భారీగా బంగారు నిక్షేపాలు ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు.

వివరాలు 2లో..

## కోటి కాదు.. నియోజకవర్గానికి రూ. 5 కోట్లు అడిగా:
## టీడీపీతో పొత్తుపై జడ శ్రావణ్ సంచలన వ్యాఖ్యలు



- టీడీపీని నియోజకవర్గానికి రూ. 5 కోట్లు, 5 సీట్లు అడిగింది నిజమే
- ఇది రాజకీయ ప్రక్రియలో భాగమేనని వెల్లడి
- చంద్రబాబు అరెస్ట్, బీజేపీ-జనసేన రావడంతో మమ్మల్ని పక్కనపెట్టారు
- 2029 నాటికి 15 లక్షల ఓటు బ్యాంకు సాధించడమే లక్ష్యం
- వ్యతిరేక గళాలను అణచివేయడం కూటమి ప్రభుత్వానికి తగదు
- రాజకీయంగా కుదిరితే జగన్‌తోనూ కలిసి పనిచేస్తా

జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు, న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ సంచలన విషయాలు వెల్లడించారు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీతో పొత్తు కోసం తాను నియోజకవర్గానికి కోటి రూపాయలు కాదు, ఏకంగా ఐదు కోట్ల రూపాయలతో పాటు ఐదు అసెంబ్లీ సీట్లు డిమాండ్ చేశానని ఆయన అంగీకరించారు. ఓ యూట్యూబ్ చానెల్‌కు ఇచ్చిన

వివరాలు 2లో..

## తెలంగాణకు భారీ వర్ష సూచన...
### ఐదు రోజుల పాటు అలర్ట్



- తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు
- ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కి.మీ వేగంతో గాలులు
- అక్టోబర్ 27 నుంచి పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
- నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన
- పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో ఆర్టీఏ మెరుపు దాడులు..
## ప్రైవేట్ బస్సులపై కొరడా.. పలు బస్సుల సీజ్

- కర్నూలు బస్సు అగ్నిప్రమాదం నేపథ్యంలో ఆర్టీఏ అప్రమత్తం
- హైదరాబాద్ వ్యాప్తంగా ప్రైవేట్ ట్రావెల్స్‌పై ముమ్మర తనిఖీలు
- బండ్లగూడలో 12 బస్సులపై కేసులు, 8 వాహనాల సీజ్



కర్నూలులో జరిగిన బస్సు అగ్ని ప్రమాదం ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్ వ్యాప్తంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పలు వాహనాలపై కేసులు నమోదు చేయడంతో పాటు

వివరాలు 2లో..

## నవీన్ యాదవ్ గల్లీల బిడ్డ..
# గడీల బిడ్డ కాదు



నవీన్ యాదవ్ గడీల బిడ్డ కాదు..గల్లీల బిడ్డ, గరీబోళ్ల బిడ్డ అని అన్నారు మంత్రి సీతక్క. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా జూబ్లీహిల్స్ లో ఎన్నికల ప్రచారం చేశారు.

వివరాలు 2లో..

## కాకినాడ దిశగా ‘మొంథా’ తుపాను...
## కలెక్టర్ సూచనతో పవన్ కల్యాణ్ పర్యటన వాయిదా!

- బంగాళాఖాతంలో మొంథా తుపాను
- కాకినాడ సమీపంలో తీరం చేరే అవకాశం
- జిల్లా కలెక్టర్ తో పవన్ కల్యాణ్ టెలీకాన్ఫరెన్స్
- తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశం
- ఏలేరు ఆయకట్టు రైతులను ముందుగానే హెచ్చరించాలని సూచన



బంగాళాఖాతంలో ఏర్పడిన ‘మొంథా’ తుపాను కాకినాడ సమీపంలో తీరాన్ని తాకే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యం లో జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా

వివరాలు 2లో..

## మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి... అక్కడ మేం అత్యాధునిక విమానాశ్రయం నిర్మిస్తాం



“గత పదేళ్లలో దేశంలో ఎన్నో విమానాశ్రయాలను నిర్మించాం. ఈ విషయంలో మేం నిపుణులమయ్యాం. మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి, మేం అక్కడ అత్యాధునిక విమానాశ్రయాన్ని నిర్మిస్తాం” అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా

వివరాలు 2లో..

- ఢిల్లీలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు
- 2047 నాటికి దేశంలో 350 విమానాశ్రయాలే లక్ష్యమని వెల్లడి
- AI-171 విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని స్పష్టీకరణ
- దేశంలోనే తొలిసారిగా విమానం బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేశామని ప్రకటన

## ఎడిటర్ వ్యూ

# బాలయ్య ఒంటరి

నందమూరి బాలకృష్ణ కేవలం సినీ హీరో మాత్రమే కాదు. సాక్షాత్తూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ తనయుడు. హిందూపురం శాసనసభ్యుడు. మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరిబాలకృష్ణకు టీడీపీ నేతలు అండగా నిలవడం లేదా? అంటే లేదనే అంటున్నారు. అందులోనూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు నందమూరి బాలకృష్ణ వియ్యంకుడు. అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ కు పిల్లనిచ్చిన మామ. ఇన్ని ట్యాగులున్న బాలయ్యకు అండగా నిలబడేందుకు టీడీపీలో ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడంపై నందమూరి బాలకృష్ణ అభిమానుల్లో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. టీడీపీలోనూఅదే చర్చ నడుస్తుంది. కారణమయ్యాయటఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో... ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నందమూరి బాలకృష్ణ అప్పట్లో రాజకీయాల్లో కలకలం రేపాయి. జగన్ ను సైకోగాడంటూ.. చిరంజీవిపైనవ్యాఖ్యానించడంతో కూటమి పార్టీల్లోనే ఇబ్బందులు వచ్చే అవకాశముందని భావించి చంద్రబాబు అలెర్ట్ అయ్యారు. హైదరాబాద్ లో ఆరోగ్యం బాగాలేక నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ వద్దకు వెళ్లిపరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేత అసెంబ్లీలో తాను చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించి కొంత నష్ట నివారణ చర్యలు చేపట్టారు. అప్పుడు కూడా నందమూరి బాలకృష్ణకుఅండగా నిలుస్తూ ఎవరూ మాట్లాడలేదు. ఒక్క సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాత్రమే బాలకృష్ణకు అండగా నిలిచారు... తాజాగా నందమూరి బాలకృష్ణపై వైసీపీ అధినేత జగన్ సంచలన వ్యాఖ్యలుచేశారు. అసెంబ్లీకి బాలకృష్ణ తాగి వచ్చాడంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు బాలయ్య ఫాన్స్ ను ఆగ్రహానికి గురి చేశాయి. కల్తీ మద్యం పైన, ఇతర విషయాలపై జగన్ మాట్లాడిన వాటికి మాత్రం మంత్రులు, టీడీపీ నేతలురియాక్ట్ అయ్యారు కానీ, బాలకృష్ణ వ్యవహారంలో మాత్రం ఎవరూ వేలు పెట్టే సాహసం చేయలేదు. నందమూరి బాలకృష్ణపై అంతటి తీవ్రస్థాయిలో కామెంట్స్ చేస్తే ఎందుకు టీడీపీ నేతలు అండగా నిలబడలేదన్నదిబాలకృష్ణ ఫ్యాన్స్ మాత్రం వర్రీ అవుతున్నారు. నందమూరి బాలకృష్ణ పార్టీ కోసం ఇంత కష్టపడుతున్నప్పటికీ ఆయనను విమర్శించినా ఏ ఒక్కరూ రియాక్ట్ కాకపోవడం వెనక బలమైన కారణం ఉండి
ఉంటుందంటున్నారు. చంద్రబాబు, లోకేశ్ విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత మాత్రమే దీనిపై క్లారిటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.మద్యం తాగొచ్చారా...

బాలకృష్ణ గురించి చెప్పనవసరం లేదు. ఆయన తన మనసులో ఉన్న మాటనే చెబుతారు. ఏది ఉంచుకోరు కూడా. మొన్నటికి మొన్న జగన్మోహన్ రెడ్డిని అసెంబ్లీలోనే ఉతికి ఆరేశారు. వాడు సైకో గాడు అంటూ చాలాతేలిగ్గా తీసుకొని మాట్లాడారు. సినీ పరిశ్రమను అగౌరవపరిచారు అంటూ చెప్పే క్రమంలో చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో.. జగన్మోహన్ రెడ్డి పై బాలకృష్ణ కామెంట్స్ పక్కకు వెళ్లిపోయాయి. అయితే బాలకృష్ణను
మాత్రం జగన్మోహన్ రెడ్డి మరిచిపోలేకపోతున్నారు. తనను సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకోవడాన్ని తట్టుకోలేకపోతున్నారు. జగన్ ఇటీవల ప్రెస్ మీట్ లో అది స్పష్టంగా తెలుస్తోంది. బాలకృష్ణ అసెంబ్లీకి తాగివచ్చాడు అంటూ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా బాలకృష్ణపై ఏ రేంజ్ లో ఆయనకు కోపం ఉందో అర్థం అవుతుంది.జగన్మోహన్ రెడ్డి నందమూరి బాలకృష్ణకు పెద్ద అభిమాని అని అంతా చెబుతారు.రాజకీయాల్లోకి రాక మునుపు బాలకృష్ణ అభిమాన సంఘం ప్రతినిధిగా ఉండేవారని ఒక ప్రచారం ఉంది. పైగా బాలకృష్ణ విషయంలో రాజశేఖర్ రెడ్డి సాయం చేశారని.. జగన్మోహన్ రెడ్డికి సాఫ్ట్ కార్నర్ ఉందని వైసీపీ నేతలుతరచూ చెబుతుంటారు. కానీ మొన్నటి అసెంబ్లీ ఎపిసోడ్లో బాలకృష్ణ సినిమాల్లో విలన్లపై డైలాగ్ కొట్టినట్టే.. జగన్మోహన్ రెడ్డిని ఇచ్చి పడేశారు. ఎవడు ఆ సైకో గాడా అంటూ తేలిగ్గా మాట్లాడారు. సినీ పరిశ్రమ పెద్దలు నాటిసీఎం జగన్ ను తనను రమ్మన్నారని.. కానీ తాను వెళ్లలేదని.. ఆ సైకో గాడిని కలిసేందుకు తనకు ఇష్టం లేదని తేల్చి చెప్పినట్లు చెప్పారు బాలకృష్ణ. ఎవరో వెళితే జగన్ తగ్గారన్నది తప్పు అని.. అందులో ఎంత మాత్రంనిజం లేదని తేల్చి చెప్పారు. దీంతో మెగాస్టార్ చిరంజీవి పై బాలకృష్ణ ఏదేదో అన్నారని సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. చిరంజీవి స్పందించడంతో అదే హైలెట్ అయింది.అయితే అదే రోజు శాసనసభకు బాలకృష్ణమందు తాగి వచ్చారని తాజాగా ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి. మద్యం తాగి వచ్చిన వ్యక్తికి శాసనసభలో అనుమతిస్తారా? అంటూ విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. దీంతో బాలకృష్ణ వ్యాఖ్యలతో జగన్మోహన్ రెడ్డిహర్ట్ అయినట్లు తెలుస్తోంది. వాస్తవానికి బాలకృష్ణ ఎపిసోడ్ లో చిరంజీవి ద్వారా పొలిటికల్ మైలేజీ పొందాలని వైసీపీ భావించింది. కానీ ఆ ప్రయత్నాలు పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇటీవల కందుకూరు నియోజకవర్గంలోజరిగిన హత్యను సైతం అలానే వినియోగించుకోవాలని చూశారు. కమ్మ, కాపు కులాల మధ్య.. నేతల మధ్య.. వ్యక్తుల మధ్య ఏ చిన్నపాటి పరిణామాలు జరిగిన తమకు అనుకూలంగా మలుచుకోవాలని చూస్తోందివైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది జగన్ మాటల్లో సైతం అర్థమవుతోంది. కమ్మ సామాజిక వర్గం పై ఆశలు వదులుకున్న జగన్ ఇప్పుడు కాపుల విషయంలో మాత్రం జాగ్రత్త పడుతున్నారు. అందుకే మరోసారి బాలకృష్ణఎపిసోడ్ను గుర్తుచేసి చిరంజీవి అభిమానులను, కాపు సామాజిక వర్గం అభిమానాన్ని పొందాలని ప్రయత్నిస్తున్నారు. అయితే జగన్ చేసిన వ్యాఖ్యలపై బాలకృష్ణ ఎలా స్పందిస్తారో చూడాలి.

## హైదరాబాద్‌లో ఆర్టీఏ మెరుపు దాడులు.. ప్రైవేట్ బస్సులపై కొరడా.. పలు బస్సుల సీజ్

- మొదటి పేజి తరువాయి

కొన్నింటిని సీజ్ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలతో ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు బెంబేలెత్తారు. రంగారెడ్డి జిల్లా బండ్లగూడ, వనస్థలిపురం ప్రాంతాల్లో ఆర్టీఏ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 60కి పైగా వాహనాలను తనిఖీ చేయగా, నిబంధనలు పాటించని 12 బస్సులపై కేసులు నమోదు చేశారు. సరైన పత్రాలు, భద్రతా ప్రమాణాలు లేని 8 బస్సులను అక్కడికక్కడే సీజ్ చేసి సమీప పోలీస్ స్టేషన్‌కు తరలించారు.మరోవైపు సంగారెడ్డి జిల్లా ముత్తంగి ఓఆర్ఆర్ ఎగ్జిట్-3 వద్ద, రాజేంద్రనగర్ పరిధిలోని గగన్‌పహాడ్ వద్ద కూడా అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్ వస్తున్న బస్సులను ఆపి సోదాలు నిర్వహించారు. బస్సుల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు, మెడికల్ కిట్ల లభ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎల్బీనగర్‌లోని చింతలకుంట వద్ద కూడా పలు వాహనాలపై కేసులు నమోదు చేశారు.
ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీలు రాబోయే రోజుల్లోనూ కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు.

## పూర్తి విశ్వాసంతో తిరిగి వస్తున్నా

- మొదటి పేజి తరువాయి

చర్చలు ఫలించి ఏపీకి మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.ఆస్ట్రేలియా పర్యటన ముగిసిన సందర్భంగా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "విశ్వవిద్యాలయాలు, ప్రముఖ పరిశ్రమలు, ఇండియా-ఆస్ట్రేలియా కౌన్సిళ్లు, సీఫుడ్ వాణిజ్య సంస్థలు, క్రీడా సముదాయాల ప్రతినిధులతో సమావేశమయ్యాను. ఈ పర్యటన ఎంతో లోతైన అవగాహనను ఇచ్చింది" అని వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని, అందుకు అనుగుణంగా మానవ వనరులను బలోపేతం చేయడం, పరిశోధన-అభివృద్ధి (ఆర్ అండ్ డీ) రంగాన్ని ప్రోత్సహించడం, నైపుణ్యం గల యువతను తయారు చేయడం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ పర్యటనలో క్రీడారంగానికి ఉన్న ఆర్థిక ప్రాధాన్యతను కూడా గుర్తించినట్లు లోకేశ్ తెలిపారు. క్రీడలను కేవలం వినోదంగానే కాకుండా, బలమైన ఆర్థిక కార్యకలాపాలుగా మార్చడంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియాలో జరిపిన చర్చలు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు అర్థవంతమైన భాగస్వామ్యాలుగా మారతాయనే పూర్తి విశ్వాసంతో తిరిగి వస్తున్నానని లోకేశ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి... అక్కడ మేం అత్యాధునిక విమానాశ్రయం నిర్మిస్తాం

- మొదటి పేజి తరువాయి

వ్యక్తం చేశారు. శనివారం నాడు ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ఆయన ప్రారంభించారు. కాగా, విస్తరణ పనుల కోసం ఏప్రిల్ 2025 నుంచి మూసివేసిన ఈ టెర్మినల్, ఆదివారం తిరిగి కార్యకలాపాలు ప్రారంభించనుంది.ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, భారత విమానయాన రంగంలో రాబోయే రోజుల్లో భారీ విస్తరణ చేపట్టనున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశంలో విమానాశ్రయాల సంఖ్యను 350కి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 164 విమానాశ్రయాలు పనిచేస్తున్నాయని, రానున్న రెండు దశాబ్దాల్లో మరో 200 ఎయిర్‌పోర్ట్‌లను నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నామని మంత్రి వివరించారు. "విమానాశ్రయాలను నిర్మించడం ఇప్పుడు పెద్ద సవాల్ కాదు, భారత్‌కు మరిన్ని విమానాలను తీసుకురావడం ఎలా అనేదే అసలైన సవాల్" అని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ఏవియేషన్ హబ్‌గా మార్చే బృహత్తర ప్రణాళికలో టెర్మినల్ 2 ఆధునికీకరణ ఒక కీలకమైన ముందడుగు అని పేర్కొన్నారు.
ఢిల్లీ విమానాశ్రయంపై ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగిన నేపథ్యంలో, దీని సామర్థ్యాన్ని 120 మిలియన్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. టెర్మినల్ 2 విస్తరణతో సుమారు 15 మిలియన్ల సీట్ల సామర్థ్యం పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక '100 మిలియన్ ప్లస్' క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా కేవలం ఆరు విమానాశ్రయాలకు మాత్రమే ఈ ఘనత ఉంది. AI-171 విమాన ప్రమాదంపై అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, దీనిపై 'సమగ్ర దర్యాప్తు' జరుగుతోందని, దానికి కచ్చితమైన కాలపరిమితి చెప్పలేమని అన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (%ూూా×దీ%) అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు చేస్తోందని వివరించారు. ఇదే సమయంలో, ప్రమాదానికి గురైన విమానం బ్లాక్ బాక్స్‌ను తొలిసారిగా భారత్‌లోనే డీకోడ్ చేశామని, ఇది దేశీయంగా సాధించిన ఒక పెద్ద సాంకేతిక విజయమని ఆయన వెల్లడించారు.

# కోటి కాదు.. నియోజకవర్గానికి రూ. 5 కోట్లు అడిగా

- మొదటి పేజి తరువాయి

ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు.ఇంటర్వ్యూలో.. "మీరు టీడీపీని 170 నియోజకవర్గాలకు కోటి చొప్పున అడిగారట కదా?" అని ప్రశ్నించగా "టీడీపీతో పొత్తు చర్చల సమయంలో నియోజకవర్గానికి కోటి కాదు, రూ. 5 కోట్లు, ఐదు సీట్లు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశాను. ఇది రాజకీయ ప్రక్రియలో భాగమే. ఐదేళ్లపాటు ప్రజల కోసం పోరాడిన మేము అసెంబ్లీలో ఉండాలనుకోవడంలో తప్పేముంది?" అని శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు. అయితే, చివరి నిమిషంలో చంద్రబాబు అరెస్ట్ కావడం, ఆ తర్వాత జనసేన, బీజేపీ కూటమిలోకి రావడంతో తమ లాంటి చిన్న పార్టీలను పక్కన పెట్టారని ఆయన వివరించారు.
భవిష్యత్ రాజకీయాలపై మాట్లాడుతూ, 2029 నాటికి బలమైన రాజకీయ శక్తిగా ఎదగడమే తన లక్ష్యమని తెలిపారు. "రాబోయే నాలుగేళ్లలో కనీసం 10 నుంచి 15 లక్షల ఓటు బ్యాంకును సాధించేందుకు కృషి చేస్తాం. అప్పుడు మా డిమాండ్లకు బలం చేకూరుతుంది. ప్రభుత్వాలను ప్రభావితం చేసే శక్తి మాకు వస్తుంది. మా వర్గం ప్రజల హక్కులను కాపాడటానికి అధికారం అవసరం" అని ఆయన పేర్కొన్నారు. రాజకీయంగా పరిస్థితులు అనుకూలిస్తే భవిష్యత్తులో జగన్ పార్టీతో కలిసి పనిచేయడానికైనా సిద్ధమేనని, అది ఆనాటి రాజకీయ సమీకరణాలపై ఆధారపడి ఉంటుందని అన్నారు.
ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా గత వైసీపీ ప్రభుత్వ బాటలోనే పయనిస్తోందని జడ శ్రావణ్ విమర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా
మాట్లాడే వారిపై, మీడియాపై కేసులు పెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. "గత ప్రభుత్వం చేసిన తప్పులనే మీరు కూడా పునరావృతం చేస్తే ప్రజలు మిమ్మల్ని కూడా క్షమించరు. కర్రు కాల్చి వాత పెట్టిన రోజున నిలువ నీడ లేకుండా పోతుంది" అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తే అది ప్రభుత్వాల మనుగడకే ప్రమాదమని ఆయన సూచించారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచన... ఐదు రోజుల పాటు అలర్ట్

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఐదు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని, కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదయ్యే సూచనలున్నాయని తెలిపింది. ఈ మేరకు శనివారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేసింది.
వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, అక్టోబర్ 25న (శనివారం) రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. అక్టోబర్ 26న ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి.
అక్టోబర్ 27 నుంచి వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. '
అక్టోబర్ 28, 29 తేదీల్లో పెద్దపల్లి, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్‌తో పాటు పలు ఉమ్మడి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈదురు గాలులతో
కూడిన వర్షాలు రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో నమోదవుతాయని పేర్కొంది. అక్టోబర్ 30 తర్వాత వర్షాల తీవ్రత క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలిపింది.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం, విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రైతులు, ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, పాత భవనాలకు దూరంగా ఉండాలని సూచించింది. జిల్లా యంత్రాంగాలు అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.

# కర్నూలు బస్సు ప్రమాదంలో వీడిన మిస్టరీ

- మొదటి పేజి తరువాయి

వెలుగులోకి వచ్చాయి.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శివశంకర్, అతని స్నేహితుడు ఎర్రిస్వామి ఇద్దరూ బైక్‌పై లక్ష్మీపురం నుంచి రాత్రి 2 గంటలకు బయలుదేరారు. ఎర్రిస్వామిని ఇంటి వద్ద దించేందుకు శివశంకర్ తుగ్గలి బయల్దేరాడు. మార్గమధ్యంలో కియా షోరూం వద్ద ఓ పెట్రోల్ బంకులో ఇంధనం నింపుకున్నారు. రోడ్డుపైకి వచ్చిన కొద్దిసేపటికే వారి బైక్ అదుపుతప్పి స్కిడ్ అయింది. వేగంగా కుడివైపున ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరూ కిందపడిపోయారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్వల్ప గాయాలైన ఎర్రిస్వామి, రోడ్డుపై ఎగిరిపడిన తన స్నేహితుడిని, రోడ్డు మధ్యలో ఉన్న బైక్ ను పక్కకి తీయాలని అనుకున్నాడు. శివశంకర్‌ను రోడ్డు పక్కకు లాగేందుకు ఎర్రిస్వామి ప్రయత్నిస్తున్న సమయంలోనే, ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చింది. రోడ్డు మధ్యలో పడి ఉన్న వారి బైక్‌ను చాలాదూరం ఈడ్చుకెళ్లింది. దాంతో ఒక్కసారిగా నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. ఈ క్రమంలోనే బస్సు పూర్తిగా దగ్ధమైంది. బస్సు మంటల్లో చిక్కుకోవడం చూసిన ఎర్రిస్వామి భయపడి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లిపోయాడు.
కాగా, ఈ ఘోర దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనమైనట్లు రాష్ట్ర హోంమంత్రి అనిత నిన్న ప్రకటించిన విషయం విదితమే. మొదట ఇది రోడ్డు ప్రమాదంగా భావించినా, ఎర్రిస్వామి వాంగ్మూలంతో ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై స్పష్టత వచ్చింది.

# ఒక్క జిల్లాలోనే 222 టన్నుల బంగారం.. రాజస్థాన్‌లో బయటపడ్డ కొత్త గనులు!

- మొదటి పేజి తరువాయి

ఈ ఆవిష్కరణతో బన్స్‌వారా.. దేశానికి కొత్త స్వర్ణ రాజధానిగా మారే అవకాశం ఉంది. జిల్లాలోని ఘటోల్ తెహసీల్ పరిధిలోని కంకారియా గ్రామంలో ఈ నిల్వలను గుర్తించారు. ఇప్పటికే ఇక్కడ ఉన్న భుకియా, జగ్‌పురా గనుల తర్వాత ఇది మూడో అతిపెద్ద బంగారు గనిగా నిలవనుంది.భూగర్భ శాస్త్రవేత్తలు జరిపిన సర్వేల ప్రకారం, కంకారియా ప్రాంతంలో దాదాపు 3 కిలోమీటర్ల మేర బంగారు ఖనిజం విస్తరించి ఉన్నట్లు బలమైన ఆధారాలు లభించాయి. ఈ ప్రాంతంలో మొత్తం 940.26 హెక్టార్ల విస్తీర్ణంలో 113.52 మిలియన్ టన్నుల బంగారు ఖనిజం ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఖనిజాన్ని శుద్ధి చేసిన తర్వాత సుమారు 222.39 టన్నుల స్వచ్ఛమైన బంగారం లభించవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాజస్థాన్‌లో ఇప్పటివరకు వెలుగుచూసిన అతిపెద్ద బంగారు నిల్వల్లో ఇది కూడా ఒకటి కావడం గమనార్హం.కంకారియా-గారా ప్రాంతంలో బంగారంతో పాటు రాగి, నికెల్, కోబాల్ట్ వంటి ఇతర విలువైన ఖనిజాలు కూడా లభించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అన్ని అనుమతులు లభించి, మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభమైతే, భారతదేశంలో బంగారం తవ్వకాలు జరిపే అతికొద్ది రాష్ట్రాల జాబితాలో రాజస్థాన్ కూడా చేరుతుంది. అంతేకాకుండా, భవిష్యత్తులో దేశం మొత్తం బంగారం డిమాండ్‌లో 25 శాతం వరకు ఒక్క బన్స్‌వారా జిల్లా నుంచే సరఫరా చేసే సామర్థ్యం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.
ఇదిలా ఉండగా, గతంలో భుకియా-జగ్‌పురా మైనింగ్ బ్లాక్‌ల కోసం ప్రభుత్వం నిర్వహించిన వేలంలో గెలిచిన సంస్థ.. అవసరమైన హామీ మొత్తాన్ని జమ చేయడంలో విఫలమైంది. దీంతో ప్రభుత్వం ఆ లైసెన్స్‌ను రద్దు చేసింది. ప్రస్తుతం ఈ బ్లాక్‌ల కోసం మళ్లీ టెండర్ల ప్రక్రియ పూర్తి కాగా, నవంబర్ 3న బిడ్లను తెరవనున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక రెవెన్యూ వాటాను చెల్లించే సంస్థకు మైనింగ్ లైసెన్సును కేటాయించనున్నారు.

# నవీన్ యాదవ్ గల్లీల బిడ్డ.. గడీల బిడ్డ కాదు

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. బోరబండ సైట్ 3 లోని జ్యోతి నగర్ కాలనీలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్లో ప్రసంగించిన మంత్రి సీతక్క .. జూబ్లీహిల్స్ అభివృద్ధికి నవీన్ యాదవ్ గెలుపు చాలా అవసరం ఉందన్నారు. మూడుసార్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నా అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వం అని చెప్పారు. అందుకే పేదలకు ఉచితంగా బియ్యం, ఉచిత రవాణా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు సీతక్క అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగున్నర లక్షల మందికి ఇండ్లను మంజూరు చేశామన్నారు మంత్రి సీతక్క. జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలిస్తే పేదలకు ఇండ్లు వస్తాయన్నారు. పట్టణాలలో తక్కువ జాగా ఉన్నవాళ్లు ఇండ్లు కట్టుకునేందుకు రూల్స్ ను మార్చామ చెప్పారు. పట్టణాల్లో జి ప్లస్ వన్ విధానంలో ఇల్లు కట్టుకునేందుకు జీవో ఇచ్చాని చెప్పారు. మహిళల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతి మహిళను మహిళా సంఘంలో చేర్చుతున్నాం.. మహిళలకు 27 వేల కోట్ల బ్యాంకు రుణాలు ఇచ్చామని చెప్షరు. మహిళా సంఘాలకు ప్రమాద బీమా లోన్ బీమా కల్పిస్తున్నాం అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ వాళ్లు ఏమి పని చేయలేదని ఫైర్ అయ్యారు పనిచేసే వ్యక్తిగి గుర్తించవ్వచ్చు. నవీన్ పేరులోనే విన్ ఉందన్నా ఆయన పేరులోనే గెలుపు ఉం దన్నారు. ఆయన విజయం సాధించడం ఖాయమన్నారు. హస్తం గుర్తుకు ఓటు ఇస్తే సంక్షేమ పథకాలు వస్తాయిన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచిన ఉపయోగం లేదన్నారు సీతక్క. నవీన్ రెండుసార్లు ఓటమిపాలైన వెనుకడుగు వేయలేదన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉన్నాడని.. జూబ్లీహిల్స్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే నవీన్ యాదవ్ గెలవాలన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వానికి, జూబ్లీహిల్స్ ప్రజలకు మధ్య వారధిగా నవీన్ యాదవ్ సేవలందిస్తాడన్నారు. ఇల్లు కావాలంటే కాంగ్రెస్కు .. కన్నీళ్లు కావాలంటే బీఆర్ఎస్ కు ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ సమయంలో జూబ్లీహిల్స్ కు కావాల్సింది సెంటిమెంట్ కాదు.. డెవలప్మెంట్ అని అన్నారు సీతక్క. బీఆర్ఎస్ మాయమాటలకు మోసపోవద్దు..మోసపోతే గోసబడుతామని చెప్పారు. కాంగ్రెస్ కు ఓటేసి నవీన్ యాదవ్ అని గెలిపిస్తే అభివృద్ధి చేసే బాధ్యత తమదన్నారు. కొత్త ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, కొత్త రోడ్లు, కావాలంటే నవీన్ యాదవ్ కి ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు సీతక్క.

## 'మొంథా' తుపాను వస్తోంది... అప్రమత్తంగా ఉండండి

- మొదటి పేజి తరువాయి

పునరావాస కేంద్రాలకు తరలించే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. పరిస్థితులను బట్టి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే అధికారాన్ని కలెక్టర్లకే అప్పగించారు. అన్ని ప్రధాన, మధ్య తరహా జలాశయాల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని, నీటి విడుదలను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు స్పష్టం చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే ప్రభావిత ప్రాంతాలకు తరలించి, సహాయక చర్యలకు సిద్ధంగా ఉంచాలన్నారు. కాకినాడలో 'హాస్పిటల్ ఆన్ వీల్స్' సేవలను అందుబాటులో ఉంచాలని ప్రత్యేకంగా సూచించారు.
ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, నిత్యావసరాల పంపిణీ వంటి అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాలకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, క్షేత్రస్థాయిలో నష్ట నివారణ చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించారు.

## వైకాపా అక్రమాలన్నింటినీ బయటకు తీస్తాం

- మొదటి పేజి తరువాయి

చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని నాసిరకం బ్రాండ్లు అమ్మిన జగన్‌కు.. మద్యం గురించి నీతులు మాట్లాడే అర్హత లేదని తేల్చి చెప్పారు. విజయవాడలో ఉమ్మడి కృష్ణా జిల్లా కూటమినేతల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు అజెండాగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాన్ని కూటమి నేతలు ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గాల సమస్యలపై త్వరలో సీఎంని కలవాలని నిర్ణయించినట్లు తెలిపారు. మాజీ మంత్రులు పేర్ని నాని, జోగి రమేశ్‌ల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలన్నారు. ప్రజలు జగన్‌ని నమ్మే పరిస్థితిలో లేరని కొల్లు అన్నారు. కుటుంబంలో వచ్చినట్లే పార్టీలోనూ చిన్న చిన్న గొడవలు రావడం సహజమని, తిరువూరు విషయాన్ని ముఖ్యమంత్రి చూసుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## కరూర్ బాధితులను కలవనున్న విజయ్.. రిసార్ట్‌లో 50 గదులు బుక్

- మొదటి పేజి తరువాయి

కలవనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. సోమవారం (అక్టోబర్ 27) చెన్నై సమీపంలోని రిసార్టులో వారిని పరామర్శించనున్నారు.
అందుకోసం టీవీకే పార్టీ రిసార్టులో 50 గదులను బుక్ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దాంతో ఒక్కో బాధిత కుటుంబాన్ని వ్యక్తిగతంగా కలిసి సంతాపం తెలియజేస్తారని తెలుస్తోంది. వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించేందుకు ప్రభుత్వం అనుమతించకపోవడంతో ఈ ఏర్పాటు చేసినట్లు పార్టీ పేర్కొంది. "మేం వేదిక వద్దకు చేరుకోవడానికి వారు మాకు బస్ బుక్ చేశారు. మాలో చాలామంది వెళ్తున్నాం" అని బాధిత కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి మీడియాకు వెల్లడించారు.కరూర్‌లో విజయ్ నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది (%ఖుతీబతీ స్ఖుఎజూవసవ%). ఈ ఘటనకు సంబంధించి టీవీకేకు సంబంధించిన కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ విజయ్ పార్టీ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దీన్ని తొలుత వ్యతిరేకించిన న్యాయస్థానం.. ఆ తర్వాత సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. మరోవైపు.. ప్రామాణిక నిర్వహణ విధాన నిబంధనలు (%వాూా%) రూపొందించేవరకు హైవేలపై ఏ రాజకీయ పార్టీ సభలకు పోలీసులు అనుమతివ్వరని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది.

## కాకినాడ దిశగా 'మొంథా' తుపాను... కలెక్టర్ సూచనతో పవన్ కల్యాణ్ పర్యటన వాయిదా!

- మొదటి పేజి తరువాయి

ఎదు ర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌తో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి, కీలక సూచనలు జారీ చేశారు.
తుపాను ప్రభావం ముఖ్యంగా తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, తాళ్ళరేవు మండలాలపై అధికంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్నట్లు ఈ సందర్భంగా చర్చించారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, తీరప్రాంత గ్రామాల ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. తుపాను షెల్టర్లలో ఆహారం, మంచినీరు, మందులు, పాలు వంటి నిత్యావసరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, నీటిపారుదల, అగ్నిమాపక శాఖలతో పాటు విపత్తు నిర్వహణ బృందాలను (%చీణ=ఖీ%) సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఉప్పాడ వద్ద సముద్ర కోతకు గురయ్యే ప్రాంతంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, మత్స్యకారులు వేటకు వెళ్లకుండా కట్టడి చేయాలని స్పష్టం చేశారు.ఏలేరు రిజర్వాయర్ నీటిమట్టంపై ఆరా తీయగా, రిజర్వాయర్ పూర్తిస్థాయి సామర్థ్యానికి చేరువలో ఉందని, గేట్లు ఎత్తే ముందు ఆయకట్టు రైతులను, ప్రజలను అప్రమత్తం చేస్తామని కలెక్టర్ షాన్ మోహన్ వివరించారు. దీనిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల రైతులు, ప్రజలకు ముందస్తు సమాచారం అందించేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.కాగా, తుపాను హెచ్చరికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించేందుకు పవన్ కల్యాణ్ కాకినాడ వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అయితే, ప్రస్తుతం యంత్రాంగం మొత్తం సహాయక చర్యల సన్నద్ధతలో నిమగ్నమై ఉన్నందున పర్యటనను వాయిదా వేసుకోవాలని జిల్లా కలెక్టర్ సున్నితంగా కోరడంతో ఆయన తన పర్యటనను వాయిదా వేసుకున్నారు.

# నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణి

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 25**

వినుకొండ పట్టణంలోని నిరాశ్రయులకు యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి మేడం రమేష్ జన్మదిన సందర్బంగా వారి కుమారుల సహకారంతో రైల్వేస్టేషన్,ఆర్టీసీ బస్టాండ్,శివయ్య స్తూపం సెంటర్ లతో పాటు పలు కూడలిలో శుక్రవారం రాత్రి నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణి చేసారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు పమిడిపల్లి అనిల్ రాజ్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వినుకొండ లో విపరీతంగా చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణి చేయుటకు ముందుకు వచ్చిన మేడం రమేష్ కి మా ధన్యవాదములు తెలియచేయుచున్నాము. కార్యక్రమం లో దుప్పట్లు అందుకున్న నిరాశ్రయులు రమేష్ కి వారి కృతజ్ఞతలు తెలియచేసారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు కేక్ కటింగ్



చేసి వారికి దుశాలువ తో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమం లో రమేష్ కుమారుడు మేడం అశోక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మనోహర్ బాబు, జాయింట్ సెక్రటరీ కడియం సునీల్, సభ్యులు రత్నం రాజు, దూళ్లిపాళ్ళ శ్రీను, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు। బాపట్ల। పల్నాడు

# గిరిజన విద్యకు పెద్దపీట..విద్యార్థుల సంక్షేమం లక్ష్యం

## రూ.5.30 కోట్లతో భవన నిర్మాణ పనులకు శ్రీకారం -గిరిజన గురుకుల పాఠశాలకు కొత్త వసతులు

## నాణ్యత వేగవంతం తో పని చేయాలని సూచన శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలూరి, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 25**

గిరిజన విద్యార్థుల విద్యా అభివృద్ధి దిశగా మరో అడుగు పడింది. గిరిజన విద్యకు పెద్దపీట వేస్తూ కూటమి సర్కారు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతుంది. దీనిలో భాగంగా పర్చూరు నియోజకవర్గ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (బాలురు)లో రూ.5.30 కోట్ల వ్యయంతో అదనపు వసతుల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శంకుస్థాపన చేశారు. గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక నేతల హర్షధ్వానాల మధ్య శంకుస్థాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

**విద్యార్థుల భవిష్యత్‌కి పెట్టుబడి:ఎమ్మెల్యే ఏలూరి**

గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని దీనిలో భాగంగా సదుపాయాల విస్తరణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ గురుకుల పాఠశాలలు గ్రామీణ మరియు అట్టడుగు వర్గాల పిల్లలకు విద్యా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఆధునిక తరహా తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, డైనింగ్ హాల్, హాస్టల్ గదులు వంటి సౌకర్యాలు ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించబడనున్నాయని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. అత్యాధునిక హంగులతో నాణ్యత ప్రమాణాలతో పనులు వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు.

**గిరిజన విద్యకు ప్రాధాన్యం:కలెక్టర్ వినోద్ కుమార్**

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా గురుకుల పాఠశాలల అభివృద్ధి చేపట్టిందన్నారు.ఈ నిర్మాణం పూర్తయిన తర్వాత విద్యార్థులకు మరింత అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్నారు.బడికి వెళ్లే పిల్లలకు అమ్మకువందనం పథకం ద్వారా సంవత్సరానికి రూ.15 వేలు తల్లి బ్యాంక్ ఖాతాకు జమచేస్తుందని తెలిపారు. బడికి వెళ్లే ప్రతి విద్యార్థి కి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కిట్టును అందజేస్తుందని మధ్యాహ్నం నాణ్యతమైన భోజనం పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న గిరిజన విద్యార్థులు అందరు బాగా చదువుకోవలన్న ఉద్దేశంతో ఇక్కడ సుమారు రూ.530 లక్షలతో వసతి గృహంకు అదనపు గదులు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. తొలుత విద్యార్థులకు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ లకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాల కార్పోరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్ కుమార్ , మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు , డిఆర్డిఏపిడి లవన్న, తాసిల్దార్ బ్రహ్మయ్య, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షంషుద్దీన్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ హుస్సేన్, ఆర్టిడి కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణ, డిసీ చైర్మన్ పొద వీరయ్య, నాయుడు హనుమంతరావు, రంగయ్య, డిఇ సృజన, పాఠశాల ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు.

# గృహనిర్మాణ శాఖపై మాజీమంత్రి ప్రత్తిపాటి సమీక్ష

**నవంబర్ 5 లోపు గ్రామీణ లబ్ధిదారుల్ని గుర్తించి,**

**వారి సొంతింటి కల నెరవేర్చండి : మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎం.ఏ.వై)**

**పరిధిలో పట్టణంలో నిర్మిస్తున్న 207 ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడండి.**

**గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణ లబ్ధిదారుల**

**ఎంపికను తుదిగడువులోపు చేపట్టండి**

**జగనన్న కాలనీలు జనానికి కన్నీళ్లే మిగిల్చాయి : ప్రత్తిపాటి**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 25:**

చిలకలూరిపేట: పేదల సొంతింటి కలను నిజం చేయాలన్న బృహత్తర లక్ష్యం కోసం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని కూడా జగన్ ప్రభుత్వం నీరుగార్చిందని, ఇళ్ల నిర్మాణానికి కేంద్రమిచ్చిన నిధుల్ని దారిమళ్లించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎం.ఏ.వై)లో భాగంగా నియోజకవర్గానికి మంజూరైన గృహాలపై శనివారం ఆయన గృహనిర్మాణ శాఖ అధికారులతో క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పీఎం.ఏ.వై పథకంలో భాగంగా అర్బన్ పరిధిలో మంజూరైన 207 ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికీ ఇళ్లులేని కుటుంబాలు ఎన్ని.. ఇంకా ఎన్నిఇళ్లు అవసరమవుతాయి.. గతంలో ఇళ్లు నిర్మించుకొని నివాసముండని కుటుంబాల వివరాలు సేకరించాలని ఆయన అధికారుల్ని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్రం పట్టణాల్లో ఇళ్లు కట్టుకునే వారికి రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.80లక్షలు చెల్లిస్తోందన్నారు. పీఎం.ఏ.వై బీ.ఎల్.సీ 2.0 లో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మంజూరైన గృహా లబ్ధిదారుల ఎంపికకు కేంద్రం ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టిందని, అర్హుల వివరాల్ని ఈ యాప్ లో నమోదు చేయడం తప్పని సరి అని ప్రత్తిపాటి తెలిపారు. అర్బన్, రూరల్ పరిధిలో ఇళ్లు లేనివారు సచివాలయాల్లోని గృహనిర్మాణ శాఖ ఇంజనీర్ అసిస్టెంట్లను కలిసి తమ వివరా లు అందించాలన్నారు. పూర్తి సమాచారంపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన అనంతరం అర్హులకు కేంద్రపథకంలో ఇళ్లు మంజూరవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పీఎం.ఏ.వై కింద ఇళ్లు నిర్మించాలను కునే వారు తమవివరాలను తుదిగడువు నవంబర్ 5 లోపే నమోదుచేసుకోవాలని, అధికారులు, సిబ్బందిని కలిసి పూర్తి వివరాలు అందించాలన్నారు. అలానే గృహనిర్మాణ సిబ్బంది.. సచివాలయ సిబ్బంది అర్హుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**జగనన్న కాలనీలతో.. జనాలకు కన్నీళ్లు – వైసీపీ నేతలకు మేళ్లు**

వైసీపీ ప్రభుత్వంలో నిర్మించ తలపెట్టిన జగనన్న కాలనీల నిర్మాణ పురోగతిపై ప్రత్తిపాటి అధికారుల్ని ప్రశ్నించగా వారు పెదవి విరిచారు. నివాసానికి అనుకూలం కాని ప్రాంతాలను ఇళ్ల నిర్మాణానికి ఎంపిక చేశారని, దాంతో లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదన్నారు. జగనన్న కాలనీల ముసుగులో గత ప్రభుత్వం ప్రజలకు కన్నీళ్లు మిగిల్చిందని, భూముల కొనుగోలు..చదును.. మౌలిక వసతులు కల్పన..ఇళ్ల నిర్మాణం ముసుగులో దాదాపు రూ.2వేల కోట్లవరకు అవినీతి జరిగిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నివాసయోగ్యం కాని భూముల్ని అధికధరకు కొని వైసీపీనేతలు భారీస్థాయిలో మేళ్లు పొందారన్నారు. పేదల కనీసఅవసరాలతో వ్యాపారం చేసిన గతపాలకుల అవినీతి వ్యవహారాలను కూటమిప్రభుత్వం తప్పక వెలికితీస్తుందని, ప్రజల సొమ్ము కాజేసినవారిని చట్టపరంగా శిక్షిస్తుందని స్పష్టంచేశారు. సమీక్ష సమావేశంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మాద్దుమాల రవి, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు డిఇ కె. సాంబయ్య, ఏఈలు కె. విజయ్ కుమార్, బి. నరేంద్ర, షేక్ గౌస్ భాషా తదితరులున్నారు.

# గుంటూరులో 30న మెగా జాబ్ మేళ..

## ఎమ్మెల్యే నసీర్ అహ్మద్..




**పెన్ పవర్,గుంటూరు, అక్టోబరు 25**

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఈ నెల 30వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు శనివారం జాబ్ మేళా పోస్టర్ ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. 30వ తేది ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పొన్నూరు రోడ్ లో ఉన్న ఆంధ్రా ముస్లిం కళాశాల ప్రాంగణంలో జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నదని;అన్నారు. దాదాపు 30 కి పైగా కంపెనీలు పాల్గొంటున్నాయని,;;935 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. జిల్లాలో ఉన్న యువతి యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు మహ్మద్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మెగా జాబ్ మేళాలో 10వ తరగతి నుంచి బి.టెక్ వరకు విద్యార్హత కలిగినవారు అర్హులన్నారు. ఈ జాబ్ మేళాలో ఎల్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రైమరియా హెల్త్ కేర్, నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయని తెలిపారు. విద్యార్హత, ఉద్యోగం అనుసరించి రూ.10 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని చెప్పారు. ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా,;;ఫార్మసి, పి.జి విభాగాల్లో విద్యార్హత ఉన్న 18–25 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతి యువకులు బయోడేటా లేదా రెస్యూమ్, విద్యార్హత సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కావచ్చని వివరించారు. వివరాలకు డి. నరేష్ (98663 66187), రామకృష్ణా రెడ్డి (7731982861), ఎన్. కృపానందం (9581794605), టోల్ ఫ్రీ నంబర్: 9988853335, 8712655686, 8790118349, 8790117279 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని అన్నారు. ఔత్సాహిక యువతి యువకులు ముందుగా హెచ్ టి టి పి ఎస్ ://నైపుణ్యం.అప్.గవర్నమెంట్.ఇన్/ అనే వెబ్ సైట్ లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేయకుండా ఉన్న యువతీ యువకులు జాబ్ మేళా జరుగు ప్రదేశంలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రములో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు యు.చెన్నయ్య; తదితరులు;పాల్గొన్నారు.

# జైత్రయాత్రలా సీఎం చంద్రబాబు పర్యటన...



**పెన్ పవర్, గుంటూరు జిల్లా, అక్టోబర్ 25**

ఏపీఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన, మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన జైత్రయాత్రలా సాగిందని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు. శనివారం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందకూడదని వైసీపీ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా రాష్ట్రాభివృద్ధే అజెండా.. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఓవైపు సీఎం చంద్రబాబులో పెట్టుబడి వేట కొనసాగిస్తుంటే మరోవైపు ఆస్ట్రేలియాలో రాష్ట్రానికి పెట్టుబడుల జాతర తీసుకువచ్చేందుకు మంత్రి నారా లోకేష్ శ్రమిస్తున్నారు. వీరు పడుతున్న శ్రమ వలనే నేడు విశాఖకు 15 బిలియన్ డాలర్లతో ఏఐ సిటీ ఏర్పాటుకు గూగుల్ ముందుకొచ్చిందన్నారు. వైసీపీ చేయలేని అభివృద్ధి, తీసుకురాలేనన్ని పెట్టుబడులు, పరిశ్రమలను చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. ప్రజల ఆశయాల సాధన కోసం, ఉద్యోగ సృష్టి కోసం, రాష్ట్ర ప్రగతి కోసం కూటమి ప్రభుత్వం ప్రతీ రోజూ కృషి చేస్తోందన్నారు. కానీ ప్రజలకు మంచి జరగడం ఇష్టం లేని వైసీపీ.. ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ను భారత్లోనే కాదు ప్రపంచ పెట్టుబడుల గమ్యంగా మార్చడమే లక్ష్యంగా సీఎం %ఏజుజూ% పర్యటన సాగిందని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనువైన వాతావరణాన్ని వివరించి ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దుబాయ్, అబూదాబీ వంటి దేశాల్లో పర్యటించి రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, హౌసింగ్ రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై అనేక కంపెనీల ప్రతినిధులతో చర్చించారు.

# ములకలూరు గ్రామంలో సర్వే నెంబర్ 445 లో ఎస్సీలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

## ఎమ్మార్పీఎస్ఎస్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ

**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 25**

పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టరేట్లో జరిగిన ప్రజా పరిష్కార వేదిక నందు శనివారం జిల్లా కలెక్టర్ కి ఎమ్మార్పీఎస్ఎస్ కమిటీ ద్వారా వినతిపత్రం ఇవ్వటం జరిగినదన్నారు. వెంటనే స్పందించిన కలెక్టర్ మీ సమస్యకు త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినదన్నారు. ఈ సందర్భంగా మీరయ్య మాట్లాడుతూ అప్పట్లో కలెక్టర్ శివ శంకర ఇళ్ల స్థలాలు కేటాయించాలని నరసరావుపేట తాసిల్దార్ కి ఆదేశాలు జారీ చేయడం జరిగినది ఎలక్షన్ కోడ్ వలన ఆగిపోవడం జరిగినదన్నారు. తిరిగి (ఎక్స్) కలెక్టర్ పి. అరుణ్ బాబు కూడా నరసరావుపేట తాసిల్దార్ వేణుగోపాలరావు కి ములకలూరు ఎస్సీలకు స్థలాలు కేటాయించాలని కోరడం జరిగినది కానీ నరసరావుపేట తాసిల్దార్ ఇద్దరు కలెక్టర్ లకి చెప్పిన వారి మాటను బేఖాతారు చేసిన తాసిల్దార్. ఎమ్మార్పీఎస్ఎస్ తరపున మేము ఒకటే చెబుతున్నాము. ములకలూరు గ్రామంలో చుట్టూ వెంచరు మధ్యలో ఎస్సీలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడం ఇష్టం లేకనా వెంచర్ లోకి మాల మాదిగలు వస్తే అగ్రకులస్తులకు ఇబ్బందులు ఎదురవుతాయని నరసరావుపేట తాసిల్దార్ వేణుగోపాలరావు ఆలోచిస్తున్నాడేమోనని ఈ సభ మొహంగా మేము చెబుతున్నాము. కుల వివేక్షత లేకపోతే ఇద్దరు కలెక్టర్ చెప్పినా కానీ మాల మాదిగ లకు స్థలాలు కేటాయించకపోవడం దీని వెనక అర్థమేమిటో మాకు తెలియటం లేదుఅని వాపోయారు. మొన్న మంగళగిరిలో విద్యాశాఖ మినిస్టర్. నారా లోకేష్ బాబు పట్టాలు పంపిణీ



కార్యక్రమము ఎస్సీలకు కేటాయించినారు మరియు మొన్న రొంపిచర్ల మండలంలో కొన్ని గ్రామంలో మన నర్సరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కూడా ఇళ్ల స్థలం లేని వారికి ఇళ్ల స్థలాలు పంపిణీ కార్యక్రమం చేసినారు మరియు కూటమి ప్రభుత్వము ఎస్సీ ఎస్టీలకు అన్ని విధాలుగా అండగా నిలబడి స్థలం లేని నిరుపేదలు స్థలాలు పెట్టుకోమని ఆదేశాలు జారీ చేయడం కూడా జరుగుతుంది ఈ క్రమంలో ములకలూరు గ్రామంలో మాలా మాదిగలకు నరసరావుపేట తాసిల్దార్ పట్టాలు ఇవ్వకపోవడం దీని వెనక అంతర్గత సమస్య ఉందని మేము



అనుకుంటున్నాము. మాలా మాదిగలు ఉండకూడదని కుల వివక్షత చూపుతున్నారా అనే కోణంలో బలంగా అర్థమవుతుంది. నవంబర్ 15 లోపు ములకలూరు గ్రామంలో ఉన్న ఎస్సీలకు స్థలాలు కేటాయించకపోతే కచ్చితంగా రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్లి పల్నాడు జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా మొత్తం పిలుపునిచ్చి ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు కొండమూడి సురేష్, ఎమ్మార్పీఎస్ఎస్ వినకొండ నియోజకవర్గ అధ్యక్షులు సురభి, కోటేశ్వరరావు, విజయ్ కుమార్, పేరు పోగు రత్నకుమార్, ఎమ్మార్పీఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ తుఫాన్ నేపథ్యంలో తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్రూమ్ ఏర్పాటు

### తాసిల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్ వెల్లడి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 25:**

భారీ వర్షాలు మరియు తుఫాన్ నేపథ్యంలో చిలకలూరిపేట మండల పరిధిలో ముందస్తు జాగ్రత్తగా పలు చర్యలు చేపట్టడంతో పాటు రెవిన్యూ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు తాసిల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పట్టణం నుంచి వేలూరు గ్రామం వెళ్లే దారిలో ఉన్న చప్టా మునిగిపోయే ప్రమాదం ఉందని ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రవాహం పెరిగిన వెంటనే రాకపోకలు నియంత్రణ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా నరసరావుపేట నుంచి కమ్మవారిపాలెం వెళ్లే మార్గంలో లో లెవెల్ చప్టా ఉన్నట్టు అక్కడ కూడా ఇదే విధంగా చర్యలు చేపట్టినట్టు తాసిల్దార్ తెలిపారు. తుఫాన్ నేపథ్యంలో ప్రజలు కూడా తగు జాగ్రత్తలు చేపట్టాలని అవసరమైతే కంట్రోల్ రూమ్ కు గాని 9849904025 కు ఫోన్ చేసి సహాయకు చర్యలు పొందాలని తాసిల్దార్ తెలిపారు.

## యడవల్లి వెంకటేశ్వర్లుకు మాజీ ఎమ్మెల్యే ఆమంచి నివాళి



**వేటపాలెం, పెన్ పవర్ ,అక్టోబర్ 25 :**

వేటపాలెం మండలం పందిళ్లపల్లి గ్రామానికి చెందిన యడవల్లి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మరణవార్తతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ శనివారం మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొని గాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## వరి పొలాలను పరిశీలిస్తున్న ఆర్డీవో గ్లోరియా






**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 25**

పిట్టల వాని పాలెం మండలంలోని రెడ్డి పాలెం కోమలి గ్రామాల్లోని వ్యవసాయ వరి పొలాల్లో బాపట్ల ఆర్డిఓ గ్లోరియా అధికారులతో కలిసి పరిశీలించారు అనంతరం రైతులతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఏడిఏ ధనరాజు, తహసిల్దార్ మెహర్ కుమార్, ఆర్ ఐ శ్రీనివాసరావు, అగ్రికల్చర్ ఆఫీసర్ సత్యానంద్, ఏ ఈ ఓ సుదర్శన్ రావు, వి ఏఏ బాజీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చీరాలలో వైయస్సార్ కాంగ్రెస్ రచ్చబండ

**చీరాల,పెన్ పవర్,అక్టోబర్ 25**

చీరాల మండలం సాల్మన్ సెంటర్ పంచాయతీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే నిర్ణయానికి వ్యతిరేకంగా రచ్చబండ నిర్వహించారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం భాగంగా గుంటూరు వెంకట సుబ్బారావు విధి వద్ద ఈ కార్యక్రమం జరిగింది. చీరాల వైయస్సార్ కాంగ్రెస్ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు నాయకత్వంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొని ప్రభుత్వం ప్రజా వైద్య వ్యవస్థను కాపాడాలని డిమాండ్ చేశారు.



## జగన్మోహన్ రెడ్డికి గూగుల్ సంస్థ కాదుకదా డ్రాయర్ల పరిశ్రమను కూడా స్థాపించలేడు..ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్..





**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 25.**

అసమర్ధ పాలన చేసాడు.. రాష్ట్రంలో పరిశ్రమలకు స్థానం లేకుండా చేసిన ఏకైక నేత ఏపీలో జగన్మోహన్ రెడ్డి ఒక్కడే.. పరిపాలన వ్యవస్థ ను చిన్నాభిన్నం చేసిన జగన్మోహన్ రెడ్డి కూడా చంద్రబాబు గురించి మాట్లాడటం చూస్తే సిగ్గుపడాల్సి వస్తుంది... గుంటూరు ఈస్ట్ నియోజకవర్గ పరిధిలోని సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్.. కర్నూలు బస్ ప్రమాదం దారుణమైన విషయం వారికి ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన15నెలల కలలంలో ఆరోగ్య నిధికిన్ద్5కోట్ల పైచిలుకు పేదల రక్షణకు ముఖ్యమంత్రి అందించడం ముదాహం.. ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీనుంచి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిధులు మంజూరు చేస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు కూడా సహకారాన్ని అందించాలని కోరారు. వైద్య విద్య పిపిపి ద్వారా220సీట్లు పెరుగుతాయి దానివలన విద్యార్థులు వైద్య విద్యను చదవడానికి ప్రణాళిక బద్దంగా ప్రభుత్వం నడుస్తుంది. 33సం. ల తర్వాత వైద్య కళాశాలలు ప్రభుత్వానికే చెందుతాయి అని గుర్తిచేశారు. ఆదాని పెట్టుబడులు అని జగన్మోహన్ రెడ్డి మాటలు వింటే సిగ్గుపడాల్సి వస్తుంది జగన్మోహన్ చెవిలో పువ్వులు పెట్టడానికి చూస్తున్నాడు... జగన్మోహన్ రెడ్డి హయాంలో గూగుల్ సంస్థకు ఆహ్వానం పలికాను అని చెప్పడం చూస్తే నవ్వొస్తుంది. ఒక్క పరిశ్రమను కూడా పెట్టలేని సైకో జగన్మోహన్ రెడ్డి కూడా గూగుల్ పరిశ్రమ గురించి మాట్లాడటం అంటే ప్రజలు చూస్తూనే వున్నారు. గూగుల్ సంస్థ కాదుకదా డ్రాయర్ల కంపెనీ కూడా పెట్టలేని అసమర్థ పాలన చేసిన జగన్మోహన్ రెడ్డికి మాట్లాడే అర్హతలేదని విరుచుకుపడ్డారు.

## ఎడ్లపాడు మండల ప్రజలకు పోలీసుల హెచ్చరిక



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 25**

ఎడ్లపాడు : తుఫాను ప్రభావంతో ఎడ్లపాడు మండలంలో కురువనున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ టి.శివరామకృష్ణ సూచించారు. కాలువలు, వాగులు పొంగిపొర్లుతున్న కారణంగా ప్రజలు చేపల వేటకు, ఈతకు వెళ్లరాదని ఆయన ఖండితంగా హెచ్చరించారు. ముఖ్యంగా పిల్లలను వాగుల వద్దకు పంపొద్దని, తల్లిదండ్రులు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అసౌకర్యాలకు గురైన వారు లేదా అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్లు 100 లేదా 112లకు కాల్ చేసి సమాచారం ఇవ్వవచ్చని ఎస్ఐ టి.శివరామకృష్ణ పేర్కొన్నారు. సంక్షోభ పరిస్థితుల్లో పోలీసు శాఖ అందుబాటులో ఉంటుందని, ప్రజలు సురక్షిత ప్రదేశాల్లో ఉండాలన్నారు. ప్రజలందరూ ఈ సూచనలను గమనించి సహకరించాలని కోరారు.

## నందివెలుగు రోడ్,లో హెడ్ వాటర్ వర్క్స్ లో అభివృద్ధి పనులు,కమిషనర్ పులి శ్రీనివాసులు...



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 25.**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో టెండర్ పొందిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు సమర్ధవంతంగా పర్యవేక్షణ చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం కమిషనర్ హెడ్ వాటర్ వర్క్స్ లో అభివృద్ధి పనులు, నందివెలుగు రోడ్, నగరంపాలెం మెయిన్ రోడ్లో పారిశుధ్య పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ ల వారీగా మంజూరు చేసిన అభివృద్ధి పనుల్లో జాప్యం జరగడానికి వీలు లేదని, ప్రతి పనిని ఎమినిటి కార్యదర్శులు, ఏఈలు ప్రత్యేక శ్రద్ధతో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలన్నారు. పనుల్లో లోపం జరిగితే సంబందిత కార్యదర్శి, ఏఈనే భాధ్యత వహించాలని స్పష్టం చేశారు. హెడ్ వాటర్ వర్క్స్ ఎదుట నీరు నిలబడకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే గేటు ఎదురు ప్రైవేట్ బస్ లను పెట్టకుండా చూడాలని ఆదేశించారు. నగరంపాలెం రోడ్ లో డివైడర్ వెంబడి మట్టి లేకుండా స్వీపింగ్ మెషిన్ ద్వారా శుభ్రం చేయాలని, వర్షాల సమయంలో డ్రైన్లపై తొలగించిన మ్యాన్ హోల్ మూతలను తిరిగి ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బాపట్ల రైల్వేస్టేషన్లో 174479 పూరీ

### - తిరుపతి ట్రైన్లో 21 కేజీలు గంజాయి పట్టివేత







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 25**

ఎస్ బి, జి ఆర్ పి,ఆర్ పి ఎఫ్, లా అండ్ ఆర్డర్ పోలీస్, ఈగల్ జాయింట్ ఆపరేషన్ బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ సూచనల మేరకు మాదకద్రవ్యాల తనిఖీలలో భాగంగా శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు బాపట్ల రైల్వేస్టేషన్లో పూరి – తిరుపతి ట్రైన్ ను బాపట్ల ఎస్ బి సీఐ రాంబాబు, ఎస్సై రవి, చీరాల వన్ టౌన్ ఎస్సై రాజ్యలక్ష్మి, ఉమెన్ పీసీ సునీత, బాపట్ల జి ఆర్ పి ఎస్సై సరస్వతి, ఉమెన్ పీసీ స్వప్న, పావని, బాపట్ల ఆర్ పి ఎఫ్ ఎస్సై ఎస్ యమ్ కె రెడ్డి, చీరాల జిఆర్పి ఎస్ఐ కొండయ్య, డాగ్ స్క్వాడ్ టీం కోటేశ్వరరావు డాగ్ చెర్రీ, ఈగల్ టీం క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో 21 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు.

## వైసిపి నేతల పై.. ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీవ్ర ఆగ్రహం.





**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 25**

ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టిన వైసీపీ ఘనులు, పీపీపీ విధానం పై విషం చిమ్మటం వారి మానసిక స్థితికి అద్దం పడుతుంది. – ఎమ్మెల్యే గళ్ళా మాధవి వైసీపీ హయాంలో గుంటూరు గాంధీ పార్క్, పీవీకే నాయుడు మార్కెట్ వంటి విలువైన ఆస్తులను బ్యాంకులకు ధారాదత్తం చేయటానికి యత్నించి, ప్రజాగ్రహానికి గురై వెనక్కి తగ్గిన సంగతి వాస్తవం కాదా ? అనే విషయం తెలుసుకొని అంబటి రాంబాబు మాట్లాడితే బాగుతుందని హితవు పలికిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి. ప్రజలకు మేలు చేసే పనులను వైసీపీ అడ్డుకుంటే, అదే వేగంతో అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెస్తాం ఎమ్మెల్యే గళ్ళా మాధవి వైసిపి ఎన్ని కుట్రలు పన్నిన కూడా నార్ల వెంకటేశ్వర ఆడిటోరియంను పూర్తి చేస్తాం – ఎమ్మెల్యే గళ్ళా మాధవి..

# సర్దార్ ట150 ఐక్యత జిల్లా స్థాయి ర్యాలీ.. మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ కిరణ్మయి దేవిరెడ్డి..







**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 25**

మై భారత్ గుంటూరు మరియు జిల్లా పరిపాలన విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీన సమయం ఉదయం 9 గంటలకు ప్రారంభ స్థలము జిల్లా కలెక్టరేట్ ముగింపు స్థలము గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజ్ వరకు కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్ ద్వారా వికసిద్భారత్ పాదయాత్రలు, అనే జాతీయ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం భారత యువతలో జాతీయ గర్వం, పౌర బాధ్యత భావం మరియు ఏకత స్ఫూర్తిని పెంపొందించడానికి రూపుదిద్దుకొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన భాగి దారి ద్వారా రాష్ట్రీయ నిర్మాణం దృష్టి కోణంలో, ఈ పాదయాత్ర ప్రతి పౌరునిలో దేశభక్తిని మళ్లీ జ్వలింప చేయటానికి, యువతలో దేశ నిర్మాణ భావనను బలపరచడానికి మరియు జాతీయ నాయకుల కృషికి గౌరవం చూపటానికి రూపొందించబడింది, సర్దార్ ట150 ఐక్యత ర్యాలీ- జాతీయస్థాయి ప్రారంభం,2025 అక్టోబర్ 6 న కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సర్దార్ట150 ఐక్యత ర్యాలీ ని అధికారంగా ప్రారంభించింది ఈ కార్యక్రమం భారత ఐక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఆయన విశిష్ట సేవలకు నివాళి అర్పించడానికి రూపొందించబడింది ఈ దేశవ్యాప్త ఉద్యమం యువతలో ఏక్తా దేశభక్తి మరియు పౌర చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది, సర్దార్ పటేల్ సందేశం, విభజిత భారతాన్ని ఏక్త సూత్రంలో కట్టిన నాయకుడిగా యువతను ఏక్ భారత్ – ఆత్మనిర్భార్ భారత్ ఆదర్శాలను తమ జీవన విధానంలో అనుసరించమని ప్రేరేపించడం ఈ ప్రచార లక్ష్యం..

## రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు

### తాహసిల్దార్ వెంకటేష్ నాయక్





**పెన్ పవర్ కారంపూడి అక్టోబర్ 25**

రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడొచ్చని తాహసిల్దార్ వెంకటేష్ నాయక్ అన్నారు. రెడ్ క్రాస్ బ్లడ్ డొనేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం కారంపూడి పట్టణంలో ఉన్న స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో 60 మంది అధికారులు బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో అన్ని మండలాల కన్నా.. కారంపూడి మండలంలో అధికారులు ఎక్కువమంది బ్లడ్ డొనేషన్ చేయడంలో కారంపూడి మొదటి స్థానంలో ఉన్నట్లు ఆయన తెలిపారు.మండలంలోని అధికారులు సహకరించి అందరూ ముందుకు రావడంతో ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి మండలంలోని వివిధ శాఖ అధికారులు పాలుగోన్నారు.

## భారీ వర్షాల నేపథ్యం లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టండి.. -జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా..

**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 25**

పల్నాడు జిల్లా లో ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. అక్టోబర్ 27 నుండి 29 తేదీ వరకూ భారీ వర్ష సూచనని వాతావరణ శాఖ ప్రకటించారని కలెక్టర్ పేర్కొన్నారు. 27, 28,29 తేదీలు చాలా ముఖ్యమని, 28 అర్ధరాత్రి, లేదా 29 తెల్లవారుజామున సమయం లో ఆంధ్రప్రదేశ్ లో మంతా తుఫాన్ తీరం దాటనున్నదని కలెక్టర్ అన్నారు. 4 రోజులు విస్తృతంగా వర్షాలు పడే అవకాశం ఉన్నందున ముందస్తు చేపట్టవలసిన చర్యలు దృష్ట్యా అన్ని శాఖలు సమన్వయంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అధికారులు ముఖ్యంగా జలవనరులు, రెవిన్యూ, పోలీసు,రవాణా, మత్స్యశాఖ, పంచాయతీ రాజ్, రహదారులు భవనాలు, వ్యవసాయ తదితర శాఖల అధికారులు వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్(8647-252999) ఏర్పాటు చేసాము అని చెప్పారు. అలాగే మండల, డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంచుకోవాలని, అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలకు అప్రమత్తం చేయాలన్నారు. జనరేటర్లు, త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో దండోరా వేసి ప్రజలకు అప్రమత్తం చేయాలని సూచించారు. నిత్యావసర సరుకుల పంపిణి పై ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆర్ అండ్ బి, ఈపిడిసిఎల్, వైద్య ఆరోగ్య, మత్స్య సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు అప్రమత్తం అవసరమన్నారు. ముంపుకు గురైన ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజలను తుఫాన్ రిలీఫ్ కేంద్రాలకు తరలించేలా చర్యలు



తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంత ప్రజలను ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, పాలిచ్చు తల్లులు, చిన్నారులు, వృద్ధులను, వైద్య సహాయం అత్యవసరంగా కావలసినవారిని ప్రత్యేక శ్రద్ధతో పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే ఎక్కడైనా రహదారులు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలిగితే పునరుద్ధరణ పనులు తక్షణమే చేపట్టాలన్నారు. కచ్చా ఇళ్ళు, అంగన్వాడీలు, పాఠాశాల భవనాలు పై ప్రత్యేక దృష్టి సారించి సత్వరచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## మద్యం దుకాణం వద్ద ఆకస్మిక తనికి చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 25**

విక్రయిస్తున్న మద్యాన్ని స్వయంగా పరిశీలించి, కల్తీ మద్యాన్ని అరికట్టడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఎక్సైజ్ సురక్ష యాప్ వినియోగం గురించి అవగాహన కల్పించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిలీ మద్యం కట్టడి కోసం టెక్నాలజీ బాటలో ఏపీ ప్రభుత్వం అని నకిలీ మద్యం విక్రయాలను అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం "ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్" ను అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు. బార్ కోడ్ స్కాన్ చేస్తే ఆ మద్యం బాటిల్‌కు సంబంధించిన అన్ని వివరాలు వెంటనే మీ మొబైల్‌లో కనిపిస్తాయని తెలియజేశారు. రిటైల్ షాపుల్లో కూడా స్కాన్ చేసిన తర్వాతే అమ్మకాలు జరగాలి అనే విధానం ప్రారంభమవుతోందని అన్నారు.వినియోగదారులు కూడా యాప్ ద్వారా తయారీ తేదీ, టైమ్, బ్యాచ్ నంబర్ వంటి వివరాలను చెక్ చేసుకోవచ్చు తెలిపారు. ప్రతి బాటిల్‌కి ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ సదుపాయాలు ఉంటాయని తెలిపారు.ఒక షాపుకు సరఫరా చేసిన మద్యం ఇతర షాపుల్లో అమ్మడం అసాధ్యం అని అన్నారు. టెక్నాలజీతో మద్యం నియంత్రణలో కొత్త టెక్నాలజీ విధానం తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాన్ని జయప్రదం చేయండి

**పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 25**

రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టనుంది. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 28వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉద్యమ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని పార్టీ నాయకులు తెలిపారు.శనివారం యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పుల్లలచెరువు మండల కేంద్రంలోని రైస్‌మిల్ ప్రాంగణంలో వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ను పుల్లల చెరువు వైసీపీ మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు దోమకాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య సేవలను ప్రైవేట్ చేతుల్లోకి ఇవ్వాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయం పేదలపై మోపిన భారం. వైఎస్ఆర్ ఆలోచనల స్ఫూర్తితో వైఎస్ఆర్సీపీ ప్రజల ఆరోగ్య హక్కుల కోసం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.పుల్లల చెరువు మండల వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు మాట్లాడుతూ పేదల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆసుపత్రుల ప్రైవేటీకరణను అడ్డుకోవడం



కోసం ప్రతి గ్రామంలో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తాం అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం, యువజన విభాగ సభ్యులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంట పొలాల సందర్శన



**చిన్నగంజాం, పెన్ పవర్, అక్టోబర్ 25**

గత కోన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో మండలం లోని మున్నంవారిపాలెం, కడవకుదురు గ్రామ పరిధిలో నీట మునిగిన పంట పొలాలను బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు అందించారు.ముందస్తుగా నిలవబడిన నీటిని బయటికి తీసివేసాలా చర్యలు తిసుకోవాలన్నారు.అనంతరం 30 కేజీలు యురియా మరియు 15 కేజీలు పొటాష్ వెదజల్లమని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అవికారి చంద్రశేఖర్, గ్రామ వ్యవసాయ సహాయకులు మోబినా, మరియు రైతులు పాల్గొన్నారు.

## ఘణంగా నాగులచవితి వేడుకలు



**చిన్నగంజాం, పెన్ పవర్, అక్టోబర్ 25**

నాగుల చవితి పర్వదినం పురస్కరించుకొని శనివారం మండలంలో మహిళలు భక్తిశ్రద్ధలతో పుట్టకలుగుల్లో పాలు పోసి నాగదేవతనం ఘనంగా ఆరాధించారు. సందర్భంగా పొట్టపై పూలు, పళ్ళు,పసుపు, కుంకుమ వుంచి అందంగా అలంకరించారు. ఉదయం తెల్లవారుజాము నుంచి మండలంలోని కోత్తపాలెం లో వేంచిసిన శ్రీ బాల కోటేశ్వర ఆలయంలోని పుట్ట, చిన్నగంజాం లోని లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయ పుట్ట నందు మహిళలు చేరుకోని ప్రత్యేక పూజలు చేశారు. ప్రసాదంగా పాలు,గుడ్లు సమర్పించి ఘనంగా నాగల చవితిని జరుపుకున్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త బత్తిని నాగేశ్వరరావు ఆకస్మికంగా తీవ్ర అస్వస్థత

### న్యాయం గెలవాలి - సత్యం వెలుగులోకి రావాలి





**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 25**

పల్నాడు జిల్లాలో ప్రముఖ వ్యాపారవేత్త బత్తిని నాగేశ్వరరావు శనివారం ఆకస్మికంగా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కొన్నేళ్ల క్రితం విజయవాడకు చెందిన వ్యక్తితో జరిగిన ఆర్థిక లావాదేవీల అంశంపై విచారణ కోసం నరసరావుపేట డీఎస్పీ కార్యాలయానికి పోలీసులు నాగేశ్వరరావును తీసుకెళ్లారు. విచారణ జరుగుతున్న సమయంలో ఆయనకు ఒత్తిడి కారణంగా అస్వస్థత ఏర్పడినట్లు సమాచారం. పోలీసులు మరియు కుటుంబ సభ్యులు కలిసి నాగేశ్వరరావును నరసరావుపేటలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు మరియు వ్యాపార వర్గాలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వ్యాపారవేత్త బత్తిని నాగేశ్వరరావు కుమారుడు మాట్లాడుతూ నా తండ్రి ఎల్లప్పుడూ సమాజానికి సేవ చేస్తూ, నిజాయితీతో వ్యాపారం చేస్తున్నాడు అని చెప్పారు. చిన్న ఆర్థిక లావాదేవీ విషయాన్ని విచారణ పేరుతో పోలీస్ స్టేషన్ కు పిలిపించిన డిఎస్పి. ఒత్తిడి చేయడం వల్ల ఆయన ఆరోగ్యం క్షీణించిందన్నారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో అయన వున్నారని తెలిపారు. త్వరగా కోలుకోవాలని కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.

# వ్యాసరచన డిబేట్ పోటీలలో విజేతలు నిలిచిన విద్యార్థులకు అభినందనలు.

## విద్యార్థులకు విషయ అవగాహన కల్పించిన సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ ఎం హరి కుమార చౌదరి కి అల్లినగరం హై స్కూల్ హెచ్ఎం పద్మజ ప్రత్యేక అభినందనలు.

**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 25**

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొమరోలు లోని మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన డిబేట్ పోటీలలో విజేతలుగా నిలిచిన అల్లినగరం హైస్కూల్ విద్యార్థులను ఆ పాఠశాల హెడ్మాస్టర్ మామిడి పద్మజ ,ఆ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. భారత రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈనెల 22,23 తేదీలలో పాఠశాలల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన,,వకృత్వ,క్విజ్ పోటీలను నిర్వహించారు. ఆ సందర్భంగా అల్లీనగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు శనివారం కొమరోలులో నిర్వహించిన మండల స్థాయి పోటీలలో పాల్గొన్నారు. వకృత్వ పోటీలలో అల్లినగరం హైస్కూల్ కు చెందిన టి బిందు, బి ప్రీతి విజేతలుగా నిలిచి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అలాగే వ్యాసరచన పోటీలలో అల్లినగరం హైస్కూల్ కు చెందిన కే రాణి విజేతగా నిలిచి




నియోజకవర్గ పోటీలకు ఎంపిక అయింది. శనివారం సాయంత్రం అల్లినగరం హైస్కూల్లో నిర్వహించిన అభినందన సభలో వకృత్వ, వ్యాసరచన పోటీలలో మండల స్థాయిలో విజేతలుగా నిలిచి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ, ఉపాధ్యాయులు అభినందిస్తూ నియోజకవర్గ స్థాయిలో కూడా రాణించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై విజేతలుగా తిరిగి వచ్చి పాఠశాలకు, గ్రామానికి ,మండలానికి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టాలని వారు ఆకాంక్షించారు. ఇక మండల స్థాయి పోటీలకు హాజరయ్యే విద్యార్థులకు విషయ అవగాహన కల్పించి వారు పోటీలలో విజయం సాధించేందుకు శిక్షణ ఇచ్చిన పాఠశాల సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ ఎం హరి కుమార చౌదరిని , విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చి ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు సిబ్బందిని ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ, ప్రత్యేకంగా అభినందించారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు జనార్దన్ రాజు ,పిచ్చయ్య, చంద్రమోహన్ శివరాం, హరికుమార్ చౌదరి ,శ్రీనివాసులు, ఆదిలక్ష్మి, కృష్ణమూర్తి బోధ నేతర సిబ్బంది పకీరయ్య ,వీరారెడ్డి, అశ్వినీ దేవి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్, దేవస్థానం లక్షల రూపాయల దొంగతనం..

### 6.50 లక్షల విలువైన సొత్తు ఎత్తుకెళ్లిన దొంగలు




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 25:**

నాదెండ్ల : మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఒకే రోజు వరుసగా జరిగిన రెండు చోరీలతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఒకే రాత్రిలో రెండు వేర్వేరు ప్రదేశాల్లో దొంగల బృందం చోరీలకు పాల్పడి దాదాపు రూ. 6.50 లక్షల విలువైన సొత్తును ఎత్తుకెళ్లిన ఘటన గ్రామంలో కలకలం రేపింది. గ్రామ పరిధిలోని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి దుండగులు రాగి తీగలను దొంగిలించినట్లు తెలిసింది. సుమారు 180 కిలోల రాగితీగలను ఎత్తుకెళ్లినట్లు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహకులు తెలిపారు. వాటి మార్కెట్ విలువ సుమారు రూ. 6 లక్షలుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఇక అదే రాత్రి గ్రామంలోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలోనూ మరో చోరీ జరిగింది. అక్కడ విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లగా, దాని విలువ దాదాపు రూ. 50 వేలుగా దేవస్థానం కమిటీ సభ్యులు తెలిపారు. ఘటనలపై సమాచారం అందుకున్న నాదెండ్ల పోలీసుల ఎస్ఐ పుల్లారావు బృందంతో కలిసి రెండు ఘటనా స్థలాలను పరిశీలించారు. బాధితుల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వరుస చోరీల నేపథ్యంలో గ్రామ ప్రజల్లో భయం నెలకొంది.

# చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో నాగుల చవితి పండుగ వేడుకలు

### భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు





**సి ఎస్ పురం, పెన్ పవర్ అక్టోబర్ 25**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం లోని అతిపురాతన మహిమాన్విత క్షేత్రమైన శ్రీ కామాక్షి సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో శనివారం నాగుల చవితి పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పాలాభిషేకం, పాలు, పసుపు, కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు ఆలయ ఆవరణలోని పుట్ట దగ్గర శుభ్రం చేసి నీళ్లు జల్లి ముగ్గులు వేసి పసుపు కుంకుమలు జల్లి వివిధ రకాల పూలతో అలంకరించారు పుట్టలో పాలు పోసి చలిబిండి, సజ్జలు, అరటి పండ్లు పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించి దీపాలు వెలిగించి, చల్లని పాలు, పానకం, వడలు నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ పై కారంపూడిలో కోటి సంతకాల సేకరణ

**కారంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 25**

రాష్ట్రంలో పీపీపీ విధానానికి వ్యతిరేకంగా వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల కార్యక్రమంతో కూటమి ప్రభుత్వ కళ్ళు తెరిపిద్దామని వైసిపి మండల అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, మండల యువజన అధ్యక్షులు చిలుకూరు చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కారంపూడిలో కోటి సంతకాల కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు ప్రజల వద్దకు వెళ్లి పీపీపీ విధానం వల్ల కలిగే నష్టాన్ని వివరించి వాటికి వ్యతిరేకంగా సంతకాలు సేకరించారు. వారు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మాణం చేపట్టి వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా ఆధునిక వైద్యాన్ని పేదలకు అందించాలని సంకల్పంతో చేపట్టారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీ లను పిపిపి విధానం తీసుకువచ్చారన్నారు. పీపీపీ విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రవేట్ పరం చేయడం వల్ల సీఎం చంద్రబాబు నాయుడు తన వారికి మేలు చేకూర్చి ప్రజలకు నష్టం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమం లో మల్లారెడ్డి, బైరాగి వర్మ, గోపినాయక్, శేషయ్య, పొందుగుల శ్రీను, గుండెబోయిన శివ, చిలుకూరి రవీంద్రారెడ్డి, దొంతా అంజి, దినకర్, నాగేటి శివ, బిక్కం నరిసి, శ్రీను, కుమార్ , త్రినాథ్ వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలీస్ సేవలపై అందరికీ అవగాహన అవసరం: సీఐ సుబ్బారావు

### - విద్యార్థుల కోసం వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు
### - జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు



**చీరాల, పెన్ పవర్, అక్టోబర్ 25**

సమాజంలో పోలీసులు సేవల పై విద్యార్థులకు,ప్రజలకు అవగాహన అవసరమని ఒకటవ పట్టిన సీఐ సుబ్బారావు అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా చీరాల వన్టౌన్ సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో శక్తి టీమ్ సభ్యులు పోలీసుల సేవలు, శక్తి టీం విధులు పలు వాటి పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సమాజంలో ప్రజలకు పోలీసులు అందిస్తున్న సేవలు,వారి విధులు పై అవగాహన కలిగించేలా విద్యార్థులకు పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది అన్నారు. అందులో భాగంగా పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల హైస్కూల్లో విద్యార్థినుల కోసం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. చిన్నారుల్లో ఆత్మరక్షణ, భద్రతపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు పేర్కొన్నారు. అలాగే ఎన్.ఆర్.అండ్ పిఎం బాయ్స్ హైస్కూల్లో విద్యార్థుల కోసం మహిళలపై లైంగిక వేధింపులు, మహిళా భద్రత, సామాజిక బాధ్యత వంటి అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పిల్లల్లో చిన్న వయసు నుంచే చట్టం, భద్రత, గౌరవం వంటి విలువలపై అవగాహన పెంచడం ఎంతో అవసరం. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదం చేస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ ఎస్సై హరిబాబు,కానిస్టేబుల్ సుబ్బారావు, సిబ్బంది, హెచ్ ఎం సాల్మాన్,వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రముఖ పారిశ్రామికవేత్త బత్తిని నాగేశ్వరరావు తీవ్ర అస్వస్థత

### ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు వెంటనే ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు



**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 25**

ప్రముఖ పారిశ్రామిక ప్రముఖుడైన బత్తిని నాగేశ్వరరావు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన ఆందోళన కలిగించింది. పోలీసుల విచారణ సమయంలో ఈ సంఘటన జరగడంతో కుటుంబ సభ్యులు, బంధువులు భయభ్రాంతుల్లో మునిగారు. అయితే సమాచారం తెలుసుకున్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వెంటనే చర్య తీసుకుని, మహాత్మా గాంధీ ఆసుపత్రికి చేరుకుని బత్తిని నాగేశ్వరరావు ను పరామర్శించారు. కొన్నేళ్ల క్రితం విజయవాడలోని ఒక వ్యక్తితో జరిగిన ఆర్థిక లావాదేవీల విషయంలో డిఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరైన బత్తిని నాగేశ్వరరావు, పోలీసుల సమక్షంలోనే తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే పోలీసులు ఆయనను హుటాహుటిగా నరసరావుపేటలోని మహాత్మా గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి తాత్కాలికంగా స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారన్నారు. ఈ సంఘటన గురించి సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి చేరుకున్నారు. పరామర్శించిన ఆయన, వైద్యులతో చర్చించి ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు.

# కౌశలం సర్వే పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 25**



సోమవారం లోగా జిల్లాలో కౌశలం సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో వర్క్ ఫ్రమ్ హోం సర్వే, పీఎం అవాస్ యోజన, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర, సిటిజెన్ ఈకేవైసీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వర్క్ ఫ్రమ్ హోం ద్వారా నిరుద్యోగులకు ఇంటి వద్దే ఉపాధి కల్పించే అవకాశాలను పరిశీలిస్తోందని, ఆశావహుల సర్వే, ఈకేవైసీ వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మంజూరైన గోకులం షెడ్ల నిర్మాణాలు డిసెంబరు 15 నాటికి పూర్తి చేయాలని డ్వామా పీడీని ఆదేశించారు. ఉపాధి కూలీల జాబ్ కార్డుల పునరుద్ధరణ (ఈకేవైసీ) మూడు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ఇంకుడు గుంతల నిర్మాణాలు, సుందరీకరణ పనులు లక్ష్యం మేరకు చేయాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస యోజన ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి, డీపీఓ నాగేశ్వర్ నాయక్, డీఎల్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోన్స్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం స్పెల్ బీ కాంపిటీషన్...

**కారంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 25:**

పల్నాడు జిల్లా కారంపూడి మండలంలో స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ స్పెల్ బీ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కాంపిటీషన్లో విద్యార్థులు ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. నాలుగు గ్రూపులు రెడ్ గ్రూప్ విద్యార్థులు, బ్లూ గ్రూప్ విద్యార్థులు,గ్రీన్ గ్రూప్ విద్యార్థులు,ఎల్లో గ్రూప్ విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. కాంపిటీషన్లో భాగంగా మొదట రౌండ్ రెండో రౌండ్ లో అందరికీ సమానంగా ఉన్నారు. మూడో రౌండ్లో తక్కువ స్కోరుతో ఎల్లో గ్రూప్ విద్యార్థులు ఉండగా నాలుగు రౌండ్ 5 రౌండ్లో ఎల్లో గ్రూప్ విద్యార్థులు విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ రెవరెండ్, అనిల్ కుమార్ హాజరయ్యారు. ఇలాంటి కాంపిటీషన్లో విజయం సాధించిన ప్రతి విద్యార్థికి ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ సిస్టర్ బినోమా విద్యార్థులు పోటీ తత్వంలో ఇంకా మెరుగైన విద్యను అందించడంలో మా సెయింట్ జోన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ముందుంటుంది తెలియపరిచారు. ప్రతిభను గణపరిచిన విద్యార్థులకు అభినందనలు తెలియపరిచారు. కాంపిటీషన్లో ఎల్లో గ్రూపు విద్యార్థులకు ఈ కాంపిటీషన్ లో పాల్గొన్న విద్యార్థులకు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.



## ఈశాన్య రాష్ట్రాల్లోని బస్సులతో

# ప్రైవేట్ వ్యాపారం

**కర్నూలు, అక్టోబరు 25, పెన్ పవర్:**
తెలుగు రాష్ట్రాల్లో అనేక ట్రావెల్స్ బస్సులు ఎన్ఎల్, డిడి, పివై, ఏఆర్ నంబర్ ప్లేట్లతో తిరుగుతుండటం చాలా మంది చూసే ఉంటారు. ఆ రాష్ట్రాల బస్సులు ఇక్కడెందుకు ఉన్నాయనే డౌట్ వస్తుంది. పన్నులు ఎగ్గొట్టడానికి,కఠిన నిబంధనల నుంచి తప్పించుకోవడానికి చాలా ట్రావెల్స్ కంపెనీలు.. బస్సులను ఆయా రాష్ట్రాల్లో రిజిస్టర్ చేయిస్తున్నాయి. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తక్కువ పన్నులు, రాయితీలుఉండటంతో అక్కడే రిజిస్ట్రేషన్ చేయించి.. మన దగ్గర తిప్పుతున్నారు. దీనివల్ల రాష్ట్రాల పన్ను ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా, ఫిట్‌నెస్ లేని బస్సులతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి.తెలుగు రాష్ట్రాల్లోనిట్రావెల్స్ బస్సులకు ఎక్కువగా ఇతర రాష్ట్రాల నంబర్ ప్లేట్లు ఉండటం ఎప్పుడైనా గమనించారా? ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లే ప్రైవేటు ట్రావెల్స్.. ఇలాంటి బస్సులు ఎక్కువగా ఉపయోగిస్తాయి.అంతేకాకుండా పాత బస్సులను ఇలాంటి రాష్ట్రాల్లో టూరిస్ట్ బస్సుల్లా రిజిస్టర్ చేయించి.. తెలుగు రాష్ట్రాల్లో తిప్పుతున్నారు. తాజాగా కర్నూలులో ప్రమాదానికి గురైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును కూడా డామన్‌డయ్యూలో రిజిస్టర్ అయింది. సీటింగ్ పర్మిషన్ తీసుకుని స్లీపర్‌గా మార్చారు. రవాణా పన్నులు తప్పించుకోవడంతో పాటు పలు కారణాల వల్ల ట్రావెల్స్ కంపెనీలు ఇలా చేస్తున్నాయి.ఈశాన్య రాష్ట్రాల్లో రవాణా పన్నుమినహాయింపు ఉంటుంది. అందుకే తక్కువ పన్నులు ఉంటాయి. కేంద్రపాలిత ప్రాంతాలు, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల్లో పన్నుల్లో ఇలా రాయితీలు ఇస్తారు. పర్మిట్ ఛార్జీలు కూడా తక్కువగా ఉంటాయి. ఆర్థికకార్యకలాపాలు, వాణిజ్యం, పెట్టుబడులను ప్రోత్సహించడానికి రాయితీలను ప్రభుత్వం ఒక సాధనంగా ఉపయోగించుకుంటోంది. దాన్ని ప్రైవేటు ట్రావెల్స్ కంపెనీలు సొమ్ము చేసుకుంటాయి. అందుకే ఇలాంటి రాష్ట్రాల్లోరిజిస్ట్రేషన్ చేయిస్తాయి.తాజాగా ప్రమాదానికి గురైన బస్సును డామన్ డయ్యూలో రిజిస్టర్ చేశారు. అక్కడ ఒక్కసీటుకు కేవలం రూ.450 పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అదే తెలుగు రాష్ట్రాల్లో రూ. 4500 చెల్లించాలి.అదే స్లీపర్ బస్సు అయితే రూ.12000 పన్ను కట్టాల్సి ఉంటుంది. అలా మొత్తంగా రిజిస్ట్రేషన్‌కు రూ. లక్షలు కట్టాల్సివస్తుంది.
ట్రక్కులకు ఆల్ ఇండియా పర్మిట్ ఉన్నట్లే.. భారత్ ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ అనేది కూడా ఉంటుంది. ఆ పర్మిట్ ఉన్న వాహనాలు దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా తిరగొచ్చు. అందుకే ట్రావెల్స్ కంపెనీలు అయారాష్ట్రాల్లో రిజిస్టర్ చేసిన బస్సులను.. ఏపీ-తెలంగాణ, తెలంగాణ- కర్ణాటక వంటి అంతరాష్ట్ర రూట్లలో తిప్పుతాయి. చూపిస్తారు.కొన్ని ట్రావెల్స్ కంపెనీలు తప్పుడు పత్రాలు సమర్పించి.. నాగాలాండ్ లేదా పుదుచ్చేరి వంటి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో బస్సులను రిజిస్టర్ చేయిస్తాయి. అలాంటి ప్రాంతాల్లో ఆర్టీఓ అధికారులు కూడాకొన్ని సందర్భాల్లో కమిషన్ తీసుకుని ఇలాంటి వాటికి అనుమతిస్తారని ఆరోపణలు వస్తున్నాయి.భారత్‌లో ఆర్టీఏ నిబంధనలు వివిధ రాష్ట్రాల్లో వేరుగా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో వాహన నియంత్రణ,ఫిట్‌నెస్ చెక్, లైసెన్స్ రెన్యువల్ కఠినంగా ఉంటాయి. అందుకే ఈ రాష్ట్రాల ఆర్టీఏ నియంత్రణను తప్పించుకోవడానికి.. ఇతర రాష్ట్రాల నంబర్ ప్లేట్లు ఉన్న బస్సులు నడుపుతారు.ఇంతకుముందు ఇలాంటి కేసుల్లో జరిగినదర్యాప్తుల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నాగాలాండ్ లేదా పుదుచ్చేరి వంటి రాష్ట్రాల నంబర్ ప్లేట్లతో ఉన్న బస్సులు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారిపై రిజిస్టర్ అయి ఉంటాయి. కానీ వాటి నిజమైన ఓనర్లుమాత్రం ఏపీ, తెలంగాణలో ఉండే కంపెనీలే. లీజు పేరుతో బస్సులను తిప్పుతాయి. ఇలా జరగడం వల్ల చాలా రాష్ట్రాలు పన్ను ఆదాయాన్ని కోల్పోతున్నాయి. అంతకుమించి ఫిట్‌నెస్ లేని బస్సులను నిబంధనలుపాటించకుండా నడపడం వల్ల.. అనేక మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కొన్ని రోడ్డు ప్రమాదాల్లో బస్సు ఏ రాష్ట్రానికి చెందిందో గుర్తించడమే కష్టం అవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

## వీఆర్వో, వీఆర్ఏ ను సస్పెండ్ చేసిన కలెక్టర్

**ఒంగోలు: పెన్ పవర్:** ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం ఎర్రగుడిపాడు, తొర్రగుడిపాడు గ్రామాల్లో శుక్రవారం వరద నీటిలో విద్యార్థి గల్లంతైన ఘటనపై జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినవీఆర్వో, వీఆర్ఎలను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రమాద స్థలాన్ని సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కలెక్టర్, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామనిహామీ ఇచ్చారు.

## జగన్ పై చర్యలు తీసుకుంటారా...

**విజయవాడ, అక్టోబరు 25, పెన్ పవర్:** సెంబ్లీకి వెళ్లేందుకు భయపడుతున్న జగన్ రెడ్డి అసెంబ్లీని కించ పరిచారు. బాలకృష్ణ తాగి అసెంబ్లీకి వచ్చారని అడ్డగోలుగా మాట్లాడారు.స్పీకర్ నుంచి అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆ మధ్య నర్సీపట్నం వెళ్లినప్పుడూ స్పీకర్ పై తప్పుడు ఆరోపణలు చేశారు. ఆయన ఇలా మాట్లాడటం అసెంబ్లీని కించ పర్చడమేనని కూటమి నేతలు వరుసగా తెరపైకి వచ్చి విమర్శలు చేస్తున్నారు. జగన్ రెడ్డి అసెంబ్లీకి రాకుండానే కించ పరిచారు.. ఇప్పుడు ఆయనకు సంబంధం లేకుండా అసెంబ్లి జరుగుతున్నా.. అదే పని చేశారు. ఇదంతా కూటమి నేతలు ఎందుకు చెప్పుకుంటున్నారు?. ఆయనపై చర్యలు తీసుకోవాలనుకుంటున్నారా? తీసుకుంటామని బెదిరిస్తున్నారా?ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా కరణం బలరాం.. అసెంబ్లీకి సంబంధం లేని కార్యక్రమంలో ఎక్కడో బయట.. స్పీకర్ గా ఉన్న సురేశ్ రెడ్డిపై విమర్శలు చేశారు. కరణం బలరాంపై అప్పటికే పగ పెంచుకున్న వైఎస్ అండ్ కో.. ఆయనను ఎలాగైనా శిక్షించాలనుకున్నారు. ఆయన అసెంబ్లీకి వచ్చి దూకుడుగా మాట్లాడటం ఇష్టం లేక ..ఆయనపై సస్పెన్షన్ వేటు వేయడానికి దాన్ని కారణం చేసుకున్నారు. బయట అసెంబ్లీని కించపరిచారని.. చర్యలు తీసేసుకున్నారు. ఇప్పుడు జగన్ రెడ్డి అంత కంటే ఎక్కువగా మాట్లాడుతున్నారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడిపై జగన్ అసభ్యంగా మాట్లాడుతున్నారు. అదే సమయంలో బాలకృష్ణ గురించి అనుచితంగా మాట్లాడారు. బాలకృష్ణ తాగి వచ్చారన్నదానికి ఆయన దగ్గర ఉన్న ఆధారాలేమిటో బయట పెట్టాల్సింది. అసెంబ్లీ గౌరవాన్ని తగ్గించడానికే జగన్ రెడ్డి కుట్రపూరితంగా ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. అయితే జగన్ రెడ్డిపై చర్యలు తీసుకోవడానికి కూటమికి ధైర్యం ఉండదు. పెద్దగా అవకాశం కూడా లేదు. ఎందుకంటే ఆయన అసెంబ్లీకి రావడం లేదు. అసెంబ్లీకి రాని ఆయన .. రాళ్లేస్తున్నారు.జగన్ పై చర్యలు తీసుకోవాలంటే సస్పెన్షన్ ఒక్కటే మార్గం కాదు.. అనర్హతా వేటు కూడా వేయవచ్చు. మరో ఇరవై రోజుల అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తే ఆయన అరవై రోజుల కోటా పూర్తవుతుంది. అప్పుడు అనర్హతా వేటువేయవచ్చునని డిప్యూటీ స్పీకర్ చెబుతున్నారు. అప్పుడైనా ఆ నిర్ణయం తీసుకుంటారో లేదో చెప్పడం కష్టం కానీ.. ఏ చర్యలు తీసుకోకుండా ఇలా.. జగన్ కించపరిచాడని.. అవమానించాడని మాట్లాడుతూ పోతే ఆయన ఇంకా మాట్లాడుతూనే ఉంటారు. ప్రజలు కూడా అలవాటుపడిపోతారు.

## హడావిడాతో సరా...

**కర్నూలు, అక్టోబరు 25, పెన్ పవర్:** కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంలో 20 మరణించారు. కారణం ఏమిటి.. ఎలా జరిగింది అన్నది పక్కన పెడితే .. అది ప్రమాదం. ప్రమాదాల్ని ఎవరూ ఆపలేరు. ఆ.. ఏం జరుగుతుందిలే అన్న నిర్లక్ష్యం వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతాయి. కానీ ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వీలైనంతగా ప్రాణనష్టం తగ్గడానికి తగ్గ మార్పు, చేర్పులు ఉండాలి. రూల్స్ కఠినంగా పాటించాలి. కానీ అలాంటివేమీ మన దగ్గర ఉండవు. ప్రమాదం జరిగ్గానే బస్సుల్లో ఈ ఉల్లంఘనలు ఉన్నాయని మొత్తం ట్రావెల్స్ మీద మీడియా విషం చిమ్మేస్తుంది. అంతా అవినీతేనని తేల్చేస్తారు. అప్పటికప్పుడు అధికారులు కూడా కొంత హడావుడి చేస్తారు.కానీ పరిస్థితుల్లో మార్పు మార్పు రాదు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడే హడావుడి చేయడం వల్ల ఏం ప్రయోజనం ఉంటుంది.ఆ .. ఏం జరుగుతుందిలే అని అనుకునే నిర్లక్ష్యం అన్ని చోట్లా పేరుకుపోయింది. ప్రతి చిన్న విషయాన్ని సీరియస్ గా తీసుకుని పని చేయాల్సిన రంగాల్లో రోజూ చూసే జాగ్రత్తలే కదా ఈ రోజు చూడకపోతే ఏమవుతుందని అనుకుంటారు. అలా జాతీయ రహదారులపై డ్రైవింగ్ చేసే..

ముఖ్యంగా ఈ హైస్పీడ్ బస్సుల్ని డ్రైవ్ చేసే వాళ్లు కూడా అదే నిర్లక్ష్యం చేస్తున్నారు. అందుకే ప్రైవేటు బస్సు ప్రమాదాలు అదే పనిగా జరుగుతున్నాయి. ఇటీవలి కాలంలో చాలా వరకూ ప్రమాదాల్లో ప్రయాణికులు బయటపడుతున్నారు. కర్నూలు ప్రమాదం నుంచి మాత్రం సగం మంది మాత్రమే బయటపడ్డారు.కార్ల ప్రమాదాల్లో ప్రాణాలు ఎక్కువగా పోతున్నాయని.. ఆలోచించి ఎయిర్ బ్యాగ్స్ వ్యవస్థను తీసుకు వచ్చారు. ఎయిర్ బ్యాగ్స్ వల్ల భారీ ప్రమాదాలు జరిగినా ప్రాణాలు నిలబడుతున్నాయి. అందుకే చిన్న కార్లలోనూ అన్ని సీట్లకూ ఎయిర్ బ్యాగ్స్ ఉండాలనే రూల్ తీసుకు వచ్చారు. ప్రైవేటు బస్సుల విషయంలోనూ ఇలాంటి జాగ్రత్తలు, సేఫ్టీ రూల్స్ పెట్టాల్సి ఉంది. అన్నింటి కంటే ముఖ్యంగా .. బస్సు సిబ్బంది ప్రమాదం జరిగిన వెంటనే పారిపోవడం కాకుండా.. చివరి ప్రయాణికుడ్ని కూడా రక్షించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంది. పారిపోతే ఎక్కడికిపోయినా పట్టుకొస్తారు. అదే అక్కడే ఉండి రక్షిస్తే కాస్త మానవత్వమైనా ఉందనుకుంటారు.జాగ్రత్తలు తీసుకుని ఇక ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూస్తామని రాజకీయ నేతలు, అధికారులు చెబుతూ ఉంటారు. కానీ అది వారి వల్ల కాదు. ఎందుకంటే యాక్సిడెంట్స్ చెప్పి రావు. ఎంత గొప్ప డ్రైవర్ అయినా..ఆయన తప్పు లేకపోయినా ప్రమాదానికి గురికావొచ్చు. రోడ్డుపై జరిగే ప్రమాదాల్లో ఇతరుల తప్పిదాల వల్లే ఎక్కువ మంది ప్రమాదాలకు గురువుతూంటారు. అందుకే వాటిని ఆపలేరు%౹% కానీ ఇలాంటివి జరిగినప్పుడు.. శవాలపై పేలాలు ఏరుకున్నట్లుగా హడావుడి చేయకుండా.. మెల్లగా వ్యవస్థను మార్పుచేసేలా ప్రయత్నించాలి. సేఫ్టీ నార్మ్స్ పెంచాలి. ప్రయాణికులకు.. బస్సు సిబ్బందికి అవగాహన పెంచాలి. యజమానులకు బాధ్యత నేర్పాలి. అప్పుడే మెల్లగా మార్పు సాధ్యమవుతుంది.

# ఆస్ట్రేలియాలో లోకేష్ బిజీబిజీ

**విజయవాడ, అక్టోబరు 25, పెన్ పవర్:** ఏపీకిపెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఆరు రోజుల కిందట ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు లోకేష్. వచ్చే నెలలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా ఆస్ట్రేలియా వెళ్లారు. గత ఆరు రోజులుగా దిగ్గజ సంస్థల ప్రతినిధులను కలిశారు. ఆపై ఆస్ట్రేలియాలో స్థిరపడ్డ ఆంధ్రుల సహకారంతో పెట్టుబడులపై గురి పెట్టారు. ఆస్ట్రేలియాలో ల్యాండ్ అయిన మరుక్షణం అదే పనిలో పడ్డారు లోకేష్. ఆరు రోజుల పర్యటన ముగించుకొని ఈ రాత్రికి ఏపీకి బయలుదేరనున్నారు. చివరి రోజు కావడంతో లోకేష్ బిజీ బిజీగా ఉన్నారు. బ్రిటీష్
మల్టీ నేషనల్ హెల్త్ కేర్, ఇన్సూరెన్స్ సంస్థ భూప ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బీజల్ సెజ్ పాల్, దినేష్ కంతేటి తదితరులతో మెల్ బోర్న్ లో సమావేశం అయ్యారు. విశాఖలో ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతోపాటు దిగ్గజ ఐటీ సంస్థల పెట్టుబడుల గురించి ప్రస్తావించారు. అందుకే గ్రామీణ డిజిటల్ ఆరోగ్య సేవలో కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరారు. దీనిపై బూపా సీఈవో బీజల్ సజ్ పాల్ సానుకూలంగా స్పందించారు. తమ సంస్థకు 190 దేశాల్లో 38 మిలియన్ల కస్టమర్లు ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఆరోగ్య బీమా డిజిటల్ ఆరోగ్య సేవలతో పాటు యూకే, ఆస్ట్రేలియా, స్పెయిన్ లలో వృద్ధుల సంరక్షణ కోసం కేర్ హోం లు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఏపీ ప్రతిపాదనలపై ఉన్నత స్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తప్పకుండా



విశాఖ పెట్టుబడుల సదస్సుకు హాజరవుతామని తెలిపారు మంత్రి నారా లోకేష్ ఆరు రోజులపాటు ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం అయింది. ఈనెల 19న మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు. గత ఐదు రోజులుగా తన పర్యటనలో దేశంలోని పారిశ్రామికవేత్తలను కలుసుకున్నారు. భారీగా పెట్టుబడులు పెట్టాలని కోరారు. అక్కడ దిగ్గజ ఉన్నత విద్యాసంస్థలను సందర్శించారు. విద్యా బోధనతోపాటు మౌలిక వసతుల గురించి అధ్యయనం చేశారు. ఈరోజు సాయంత్రం ఆస్ట్రేలియాలో బయలుదేరి ఏపీ చేరుకోనున్నారు. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు గల్ఫ్ దేశాల్లో మూడు రోజులపాటు పర్యటించారు. ఆయన పర్యటన సైతం విజయవంతం అయింది.

# తాడోపేడోకు సిద్ధమైన చిన్ని

**విజయవాడ, అక్టోబరు 25, పెన్ పవర్:**
విజయవాడ పార్లమెంటు సభ్యుడికి, తిరువూరు నియోజకవర్గం టీడీపీ నేతకు అసలు ఎప్పుడూ వివాదాలే నడుస్తున్నాయి. గతంలోనూ విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని, అప్పటి టీడీపీ ఇన్ ఛార్జి దేవదత్‌కు మధ్య పొసగలేదు. ఇప్పుడు కూడా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ కు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదం పీక్స్ కు చేరుకున్నాయి. ఇద్దరూ తొలిసారిగా చట్ట సభల్లో అడుగుపెట్టిన వారే.కొలికపూడి శ్రీనివాస్ అమరావతి ఉద్యమంలో రైతుల పక్షాన నిలబడి ఒక పథకం ప్రకారం సామాజికవర్గం నేతగా పాపులర్ అయి తిరువూరు టిక్కెట్ దక్కించుకున్నారు. అలాగే కేశినేని చిన్ని కూడాతన సోదరుడు కేశినేనినానితో విభేదించి టీడీపీలో కీలకంగా మారి విజయవాడ పార్లమెంటు స్థానాన్ని దక్కించుకున్నారు.అయితే గత కొన్నాళ్ల నుంచి తిరువూరులో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యేగా వార్ నడుస్తుంది. ఏ రేంజ్ లో అంటే వేర్వేరుకార్యక్రమాలను ఎవరికి వారే నిర్వహిస్తున్నారు. అయితే కొలికపూడి వరసగా తిరువూరులో వివాదాల్లో చిక్కుకోవడంతో పార్టీ నాయకత్వం అక్కడి బాధ్యతలను చక్కబెట్టే పనిని కేశినేని చిన్నికి అప్పగించింది. అప్పటినుంచి కొలికపూడి శ్రీనివాస్ నియోజకవర్గంలో నామమాత్రంగానే మారారు. నామినేటెడ్ పదవుల నుంచి, పార్టీ పదవుల వరకూ కేశినేని చిన్ని చెప్పిన వారికే దక్కుతున్నాయి. ఇది కొలికపూడి శ్రీనివాస్ ఆగ్రహానికి కారణమయింది. అయితే నిన్న ఇద్దరూ వేర్వేరు కార్యక్రమాలకు తిరువూరులో నిర్వహించడంతో మరింత వివాదానికి దారితీసింది కొలికపూడి శ్రీనివాస్ ఏకంగా కేశినేని చిన్నిపై సంచలన ఆరోపణలు చేశారు. గత ఎన్నికలసమయంలో కేశినేని చిన్ని తన నుంచి ఐదు కోట్లు డిమాండ్ చేశారని, సీటు



కావాలంటే కోట్లు ఇవ్వాల్సిందేనని షరతు పెట్టారని సోషల్ మీడియా వేదికగా కొలికపూడి శ్రీనివాస్ ఆరోపించారు. తాను ఐదుకోట్లరూపాయలను దశల వారీగా చిన్నికి అందించినట్లు వాట్సాప్ లో బ్యాంక్ స్టేట్ మెంట్ ను కూడా బయటపెట్టారు. తాను ఎవరెవరెవరికి ఎంత ఇచ్చారో కూడా క్లియర్ గా కొలికపూడి శ్రీనివాస్ చెప్పడంతో వివాదం రచ్చకెక్కినట్లయింది. తెలుగుదేశం పార్టీలో ఇది హాట్ టాపిక్ గా మారింది. గతంలోనే కొలికపూడి శ్రీనివాస్ అనేక వివాదాల్లో చిక్కుకున్నప్పుడు సాక్షాత్తూ చంద్రబాబు పిలిచి మందలించారన్న వార్తలొచ్చారు... కొలికపూడికి అంత ఆర్థికస్థోమత లేదని, కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కేశినేని చిన్ని అంటున్నారు. కొలికపూడి శ్రీనివాస్ పై మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన తిరువూరు నియోజకవర్గానికి చెందినటీడీపీ నేతలు ఆయనపై హైకమాండ్ కు ఫిర్యాదు చేశారు. క్రమశిక్షణ సంఘం ఎదుటకు కూడా కొలికపూడి శ్రీనివాస్ హాజరై వివరణ ఇచ్చారు. ఇక వివాదానికి ఫుల్ స్టాప్ పడిందనుకుంటున్న తరుణంలో తాజాగా జరిగినరచ్చ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా తయారయింది. దీంతో పార్టీ నాయకత్వం నేడు పార్టీ కేంద్ర కార్యాలయానికి రావాలని కొలికపూడి శ్రీనివాస్ ను ఆదేశించింది. అయితే చంద్రబాబు ఆదేశాలతో పల్లా శ్రీనివాసరావు పార్టీకార్యాలయానికి రావద్దని తెలిపారు. చంద్రబాబు విదేశీ పర్యటన వచ్చిన తర్వాత ఈ పంచాయతీపై స్వయంగా చంద్రబాబు దృష్టి పెట్టనున్నారు. మొత్తం మీద తేలేదేందంటే కొలికపూడి తాడోపేడో తేల్చుకోవడానికేసిద్ధమయినట్లు కనిపిస్తుంది.

# ఏపీలో హైడ్రా తరహా సంస్థ




**గుంటూరు, అక్టోబరు 25, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళగిరిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సుమారు రెండు గంటలపాటు జరిగిన ఈ చర్చల్లో.. ప్రధానంగా అనధికార
నిర్మాణాల కూల్చివేతలు, జలవనరుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేసే 'హైడ్రా'( కార్యాచరణ, దాని విజయావకాశాలపై దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్ నగర అభివృద్ధిలో హైడ్రా తీసుకున్న నిర్ణయాత్మక చర్యలుఒకప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి. హైడ్రా ఏర్పాటు అయిన తొలినాళ్లలో.. ఐపీఎస్ రంగనాథ్ నేతృత్వంలో బడాబాబుల ఫామ్‌హౌస్‌లను కూలగొట్టి, చెరువులను, కుంటలను కాపాడిన విధానానికి మంచి ప్రజాదరణలభించింది. ఆ సమయంలోనే పవన్ కల్యాణ్ కూడా ఏపీలోనూ హైడ్రా తరహా కఠిన వ్యవస్థ ఉండాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారుఅయితే.. ఆ తర్వాత అమీన్‌పూర్‌లో జరిగిన కూల్చివేతల సందర్భంగా.. పేదల ఇళ్లపైకివెళ్తున్నారనే ప్రచారం జరగడంతో.. హైడ్రాకు వచ్చిన సానుకూల ఇమేజ్ కాస్త ప్రతికూలమైంది. ఈ విమర్శలతో హైడ్రా తన దూకుడును తగ్గించుకుంది. ఇటీవలి కాలంలో ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి కాపాడి..ఫెన్సింగ్ వేయడం, బతుకమ్మ కుంటకు పూర్వస్థితి తీసుకురావడం వంటి పనులు తిరిగి మంచి పేరు తెచ్చిపెట్టాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా రంగనాథ్‌ను ఆహ్వానించి మరీ ఈ చర్చలు జరిపినట్లుతెలుస్తోంది. ఇది ఆంధ్రప్రదేశ్ నగర పాలనలో సరికొత్త సంస్కరణల ఆవశ్యకతను చెబుతోందిహైడ్రా సాధించిన లక్ష్యాలు, కార్యవిధానాలు, ఏపీలో నగర, పట్టణ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి హైడ్రా పద్ధతులను ఎలాఉపయోగించుకోవచ్చనే అంశాలపై వారిద్దరూ సమగ్రంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో అనధికార నిర్మాణాలు, ప్రభుత్వ భూముల కబ్జా, ముఖ్యంగా తీర ప్రాంతాల్లోని జల వనరుల ఆక్రమణ వంటి సమస్యలు
ఎక్కువగా ఉన్నాయి. ఈ సమస్యలను నిష్పక్షపాతంగా పరిష్కరించడానికి తెలంగాణ అనుభవం ఏపీకి ఉపయోగపడుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు జనసేన వర్గాలు తెలిపాయి.హైడ్రా కేవలం కూల్చివేతలకుమాత్రమే కాకుండా.. పట్టణ మౌలిక సదుపాయాల ప్రణాళిక, మెరుగైన పర్యవేక్షణ కోసం ఏర్పడిన వ్యవస్థ కావడంతో.. విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల భవిష్యత్తు అభివృద్ధికి ఈ అనుభవాన్నిఉపయోగించుకోవాలని పవన్ కల్యాణ్ ఆసక్తి చూపించినట్లు తెలుస్తోంది. ఏదేమైనా హైడ్రా లాంటి వ్యవస్థ ప్రతీ రాష్ట్రంలో ఉండాలని సగటు మానవుడు కోరుకుంటారు. ఏపీలో ఇలాంటి వ్యవస్థ ఏర్పాటైతే కబ్జాలు తగ్గి..ప్రభుత్వ స్థలాలు పూర్తిగా రక్షించబడతాయి.

## సెంచరీతో హోరెత్తించిన రోహిత్, కోహ్లీ హాఫ్ సెంచరీ.. మూడో వన్డేలో ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించిన ఇండియా




**హైదరాబాద్ పెన్ పవర్:** తొలి రెండు వన్డేలు ఓడిపోయి సిరీస్ కోల్పోయిన ఇండియా మూడో వన్డేలో చెలరేగి ఆడింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అదరగొట్టి ఆతిధ్య ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించింది. శనివారం (అక్టోబర్ 25) సిడ్నీ వేదికగా ముగిసిన ఈ మ్యాచ్ లో 9 వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్ లో మొదటి గెలుపు రుచి చూశారు. 237 పరుగుల ఛేజింగ్ లో రోహిత్ శర్మ (121) సెంచరీతో అదరగొడితే.. విరాట్ కోహ్లీ (74) హాఫ్ సెంచరీతో రాణించాడు. దీంతో మూడు మ్యాచ్ ల సిరీస్ ను ఆస్ట్రేలియా 2-1 తేడాతో గెలుచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. లక్ష్య ఛేదనలో ఇండియా 38.3 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 237 పరుగులు చేసి గెలిచింది. 237 పరుగుల సాధారణ టార్గెట్ తో బరిలోకి దిగిన ఇండియాకు ఓపెనర్లు శుభమాన్ గిల్, రోహిత్ శర్మ సూపర్ స్టార్ట్ ఇచ్చారు. ఆసీస్ బౌలర్లపై ఆరంభం నుంచే ఎదురు దాడికి దిగుతూ పరుగుల వరద పారించారు. తొలి వికెట్ కు గిల్, రోహిత్ 69 పరుగులు జోడించారు. గిల్ ను ఎట్టకేలకు హేజల్ వుడ్ ఔట్ చేసి తొలి వికెట్ తీశాడు. ఈ సమయంలో రోహిత్ కు జత కలిసిన కోహ్లీ జట్టును ముందుకు తీసుకెళ్లారు. ఎలాంటి తడబాటు లేకుండా స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశారు. ఈ క్రమంలో మొదట రోహిత్.. ఆ తర్వాత కోహ్లీ తమ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. వీరిద్దరూ క్రీజ్ లో పాతుకుపోవడంతో ఆసీస్ వీరి జోడీ విడగొట్టలేకపోయింది. ఉన్నంత సేపు వేగంగా ఆడిన రోహిత్ శర్మ 105 బంతుల్లో 100 పరుగుల మార్క్ అందుకున్నాడు. హిట్ మ్యాన్ ఇన్నింగ్స్ లో 11 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. అంతర్జాతీయ క్రికెట్ లో రోహిత్ కు ఇది 50 వ సెంచరీ కావడం విశేషం. వన్డే కెరీర్ లో ఇది 33 వ శతకం కావడం విశేషం.

**బ్యాటింగ్ లో ఆస్ట్రేలియా విఫలం:**

ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. 56 పరుగులు చేసిన మాట్ రెన్షా టాప్ స్కోరర్ గా నిలిచాడు. కెప్టెన్ మిచెల్ మార్ష్ (41), షార్ట్ (30), ట్రావిస్ హెడ్ (29) రాణించారు. ఇండియా బౌలర్లలో హర్షిత్ రానా నాలుగు వికెట్లు పడగొట్టాడు. సుందర్ రెండు.. అక్షర్, కుల్దీప్, సిరాజ్, ప్రసిద్ కృష్ణ తలో వికెట్ తీసుకున్నారు.

ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఆస్ట్రేలియా మొదట బ్యాటింగ్ చేయాలనే నిర్ణయం తీసుకుంది. ఆసీస్ కు ఓపెనర్లు మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్ మంచి ఆరంభం ఇచ్చారు. భారత బౌలర్లపై ఆధిపత్యం చూపిస్తూ బౌండరీలతో రెచ్చిపోయారు. తొలి వికెట్ కు 61 పరుగులు జోడించి అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని సిరాజ్ విడగొట్టాడు. ఆఫ్ స్టంప్ కు దూరంగా విసిరిన బంతిని ఆడిన హెడ్ పాయింట్ లో ప్రసిద్ కృష్ణకు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. కాసేపటికే మార్ష్ ను అక్షర్ పటేల్ బౌల్డ్ చేశాడు. హాఫ్ సెంచరీ చేసి ఊపు మీద కనిపించిన రెన్షాను సుందర్ ఎల్బీడబ్ల్యూ రూపంలో పెవిలియన్ కు పంపాడు.

124 పరుగుల వద్ద ఆస్ట్రేలియా మూడో వికెట్ కోల్పోయింది. ఈ దశలో క్యారీ, షార్ట్ కలిసి ఇన్నింగ్స్ ను ముందుకు నడిపించారు. నాలుగో వికెట్ కు 59 పరుగులు జోడించి జట్టుకు భారీ స్కోర్ అందించే ప్రయత్నం చేశారు. అయితే శ్రేయాస్ అయ్యర్ పట్టిన ఒక స్టన్నింగ్ క్యాచ్ కు క్యారీ ఔటయ్యాడు. ఇక్కడ నుంచి ఆసీస్ వరుసగా వికెట్లను కోల్పోతూ వచ్చింది. మిచెల్ ఓవెన్, మిచెల్ స్టార్క్, మాథ్యూ షార్ట్ స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. నాథన్ ఎల్లిస్ (16), కూపర్ కొన్నోల్లీ (23) సహకారంతో ఆస్ట్రేలియా 230 పరుగుల మార్క్ అందుకుంది. మరో నాలుగు ఓవర్ల ఆట ఉన్నపటికీ 46 ఓవర్లో హర్షిత్ రాణా రెండు వికెట్లు తీసి ఆసీస్ ఇన్నింగ్స్ ను ముగించాడు.

## వెనక్కి పరిగెడుతూ ఒడిసి పట్టేశాడు.. స్టన్నింగ్ క్యాచ్ పట్టి గాయపడిన అయ్యర్



**హైదరాబాద్ పెన్ పవర్:** సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో వన్డేలో టీమిండియా వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ అద్భుతమైన ఫీల్డింగ్ తో అబ్బురపరిచారు. శనివారం (అక్టోబర్ 25) ప్రారంభమైన ఈ నామమాత్రపు వన్డేలో అయ్యర్ పట్టిన స్టన్నింగ్ క్యాచ్ కు ఫిదా కావాల్సిందే. హర్షిత్ రానా వేసిన ఇన్నింగ్స్ 34 ఓవర్ నాలుగో బంతిని ఆసీస్ వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ బ్యాట్ ఎడ్జ్ తీసుకొని బాల్ గాల్లోకి లేచింది. బ్యాక్‌వర్డ్ పాయింట్ లో ఫీల్డింగ్ చేస్తున్న శ్రేయాస్ అయ్యర్ వెనక్కి వేగంగా పరిగెత్తాడు. అసాధ్యమనుకున్న క్యాచ్ ను డైవ్ చేస్తూ అందుకున్నాడు.

స్టన్నింగ్ క్యాచ్ పట్టి ఆశ్చర్యానికి గురి చేసిన అయ్యర్ గాయపడ్డాడు. డైవ్ చేసినప్పుడు అతని భుజం నేలకు బలంగా తాకింది. దీంతో నొప్పితో కాసేపు విలవిల్లాడాడు. నొప్పి ఎక్కువగా ఉండడంతో గ్రౌండ్ వదిలి వెళ్ళాడు. శ్రేయాస్ స్టన్నింగ్ క్యాచ్ తో ఆస్ట్రేలియా నాలుగో వికెట్ కోల్పోయింది. క్యారీ 24 పరుగుల వద్ద ఔటవ్వడంతో పాటు నాలుగో వికెట్ కు 59 పరుగుల భాగస్వామ్యానికి తెర పడింది. అయ్యర్ గాయంపై ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు. ఒకవేళ శ్రేయాస్ బ్యాటింగ్ కు రాకపోతే ఇండియా 10 మందితోనే ఆడాల్సి ఉంటుంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఇండియా టాస్ ఓడిపోయి మొదట బౌలింగ్ చేస్తుంది. మొదట బ్యాటింగ్ చేస్తున్న ఆస్ట్రేలియా ప్రస్తుతం 40 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. ఆరంభంలో టీమిండియా బౌలర్లు తడబడినప్పటికీ మిడిల్ ఓవర్స్ లో పుంజుకున్నారు. ఆస్ట్రేలియాను 250 పరుగుల లోపే కట్టడి చేసే అవకాశం కనిపిస్తుంది. మాట్ రెన్షా 56 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. కెప్టెన్ మిచెల్ మార్ష్ 41 పరుగులు చేసి రాణించాడు. ఇండియా బౌలర్లలో సుందర్, హర్షిత్ రానా రెండు వికెట్లు పడగొట్టాడు. అక్షర్, కుల్దీప్, సిరాజ్ తలో వికెట్ తీసుకున్నారు.

## సిడ్నీ వన్డేలో సెంచరీతో చెలరేగిన రోహిత్ శర్మ.. అంతర్జాతీయ క్రికెట్‌లో 50వ శతకం




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో వన్డేలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సెంచరీతో చెలరేగాడు. హిట్ మ్యాన్ అంటే ఏంటో.. తనపై విమర్శలు వస్తే బ్యాట్ తో ఎలా జవాబిస్తాడో మరోసారి నిరూపించాడు. శనివారం (అక్టోబర్ 25) సిడ్నీ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ లో 105 బంతుల్లో 100 పరుగుల మార్క్ అందుకున్నాడు. హిట్ మ్యాన్ ఇన్నింగ్స్ లో 11 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. అంతర్జాతీయ క్రికెట్ లో రోహిత్ కు ఇది 50 వ సెంచరీ కావడం విశేషం. వన్డే కెరీర్ లో ఇది 33 వ శతకం కావడం విశేషం. 236 పరుగుల ఛేజింగ్ లో రోహిత్ ఆరంభం నుంచి దూకుడుగా ఆడాడు. ఎలాంటి తడబాటు లేకుండా అద్భుతమైన స్ట్రైక్ రేట్ తో పరుగులు రాబట్టాడు. తొలి వికెట్ కు గిల్ తో కలిసి 69 పరుగులు భాగస్వామ్యాన్ని నెలకొల్పిన రోహిత్.. ఆ తర్వాత విరాట్ కోహ్లీతో కలిసి సెంచరీకి పైగా భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. రెండో వన్డేలో హాఫ్ సెంచరీతో సత్తా చాటిన రోహిత్.. మూడో వన్డేలో ఏకంగా సెంచరీతో చెలరేగడం విశేషం. ఈ సెంచరీతో రోహిత్ శర్మ రిటైర్మెంట్ పై వార్తలకు చెక్ పడడం ఖాయం.

టీ20 ఫార్మాట్ లో 5 సెంచరీలు చేసిన రోహిత్.. వన్డేల్లో 33.. టెస్టుల్లో 12 సెంచరీలు ఉన్నాయి. అంతర్జాతీయ క్రికెట్ లో 50 సెంచరీలు పూర్తి చేసుకున్న పదో ప్లేయర్ గా రికార్డులకెక్కాడు. ఆస్ట్రేలియాపై వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్ గా రోహిత్ మరో రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. 9 సెంచరీలతో సచిన్ తో కలిసి అగ్ర స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం వన్డే ఫార్మాట్ మాత్రమే ఆడుతున్న రోహిత్ వన్డేల్లో కోహ్లీ, సచిన్ తర్వాత అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్ గా కొనసాగుతున్నాడు.

## సాంప్రదాయంగా ఆకట్టుకుంటున్న రుక్మిణీ వసంత్!







అదృష్టం అనేది ఎప్పుడు ఎవరి తలుపు ఎలా తడుతుందో చెప్పడం అసాధ్యం. అందుకే ఆ అదృష్టం పట్టినప్పుడే సద్వినియోగం చేసుకోవాలని పెద్దలు కూడా చెబుతూ ఉంటారు. ఈ క్రమంలోనే తన అద్భుతమైన నటనతో ఏకంగా వరుసగా పాన్ ఇండియా చిత్రాలలో అవకాశాలు అందుకుంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది రుక్మిణీ వసంత్. 2024లో 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. ఇటీవల రిషబ్ శెట్టి దర్శకత్వంలో వచ్చిన 'కాంతార' సీక్వెల్ 'కాంతార చాప్టర్ 1' లో హీరోయిన్ గా అవకాశం అందుకొని భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది.ముఖ్యంగా తన అందంతోనే కాదు నటనతో అందరినీ అబ్బురపరిచిన ఈమె.. కొన్ని కొన్ని సన్నివేశాలలో హీరో రిషబ్ శెట్టి కంటే కూడా అద్భుతంగా నటించి అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమా ఇచ్చిన క్రేజ్ తో ఈమె లెవెల్ భారీగా పెరిగిపోయింది అనడంలో సందేహం లేదు.

ఇందులో సాంప్రదాయంగా మహారాణి కనకావతీ పాత్రలో అద్భుతంగా ఒదిగిపోయింది. అయితే అలాంటి ఈమె తాజాగా సోషల్ మీడియాలో యాక్టివ్ అయిపోయిందని చెప్పవచ్చు. అందులో భాగంగానే ఇంస్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలు షేర్ చేయగా అందులో అందరి దృష్టిని ఆకర్షించింది అని చెప్పవచ్చు.

అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా పూజా కన్నన్ డిజైన్ చేసిన పర్పుల్ కలర్ లెహంగా ధరించి తన అందాలతో మరొకసారి మెస్మరైజ్ చేసింది. దీనికి కాంబినేషన్లో కలంకారీ తో డిజైన్ చేసిన పైటతో తన మేకోవర్ను ఫుల్ ఫిల్ చేసింది. పగడాలు పొదిగిన సింపుల్ జువెలరీ తో తన అందాన్ని మరింత రెట్టింపు చేసిందని చెప్పవచ్చు. మొత్తానికైతే పర్పుల్ కలర్ లెహంగాలో చాలా సాంప్రదాయంగా కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది రుక్మిణి వసంత్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.రుక్మిణి వసంత్ సినిమాల విషయానికి వస్తే.. రక్షిత్ శెట్టి హీరోగా హేమంత్ ఎం రావు దర్శకత్వంలో వచ్చిన 'సప్త సాగరాలు దాటి' అనే చిత్రంతో లైమ్ లైట్ లోకి వచ్చింది ఈ ముద్దుగుమ్మ. ఇకపోతే తమిళంలో ఎస్ అనే చిత్రంలో నటించిన ఈమె.. ఆ తర్వాత ఏ. ఆర్.మురగదాస్ దర్శకత్వంలో శివ కార్తికేయన్ హీరోగా నటించిన మదరాసి సినిమాలో హీరోయిన్గా నటించింది. ఈ సినిమా ఈ ఏడాది సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ అనుకున్నంత స్థాయిలో సక్సెస్ కాలేదు. ప్రస్తుతం మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా చేస్తున్న డ్రాగన్ సినిమాలో హీరోయిన్గా అవకాశం అందుకుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

1994 డిసెంబర్ 10న కర్ణాటకలోని బెంగళూరులో కన్నడ మాట్లాడే కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి కల్నల్ వసంత్ వేణుగోపాల్. భారతదేశ అత్యున్నత శాంతి కాల సైనిక అలంకరణ అయిన అశోక చక్ర కర్ణాటక రాష్ట్రం నుండి పొందిన మొదటి వ్యక్తిగా పేరు దక్కించుకున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com